APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 25 మార్చి 2026 | సంపుటి : 17 | సంచిక : 197 | పేజీలు : 12 | వెల : 5/-



లొంగిపోయిన మావోయిస్ట్ పాపారావు

2 లో..

**రిపోర్టర్లు కావలెను**

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

# దివ్యాంగులకు కాంగ్రెస్ మోసం

- వారికి ఆరువేల పెన్షన్ హామీ ఏమయ్యింది
- దివ్యాంగులకు మద్దతుగా నేడు ఇందిరాపార్క్ వద్ద ధర్నా
- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

దాదాపు ఆరున్నర, 7 లక్షల మంది దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ చాలా వాగ్దానాలు ఇచ్చింది. 100 రోజుల్లోనే 6 వేల పెన్షన్ అని చెప్పింది. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదని ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్ దివ్యాంగులతో కలిసి మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఆర్టీసీలో ఉచిత ప్రయాణం కల్పిస్తామని హామీనిచ్చింది. బ్యాక్‌లాగ్ పోస్టుల విషయంలో, చదువుల విషయంలో కానీ చాలా వాగ్దానాలు వారి అభయహస్తం మేనిఫెస్టోలో చాలా వివరంగా ఇచ్చారు. అవన్నీ కూడా మా సోదరుల దగ్గర చాలా వివరంగా వారి ఫోన్లలో, వారి మనసుల్లో ముద్రించుకొని పోయి ఉన్నయి. తెల్లారి లేస్తే శారీరకంగా అవస్థలు పడే దివ్యాంగులు కోరుతున్నది ప్రత్యేకంగా కొత్తగా ఏం లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి. కాంగ్రెస్ పార్టీగా ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని వారు ఇవాళ అసెంబ్లీలోకి రావాలని ప్రయత్నం చేశారు. నేనడిగాను

మిగతా 2వ పేజీలో..



# మతం మారితే ఎస్సీలు కారు

- క్రిష్టియానిటిలో కుల వ్యవస్థ లేదు
- క్రిష్టియన్ మతం స్వీకరిస్తే ఎస్సీ, ఎస్టీ హక్కులు ఉండవు
- హ్రిందు, సిక్కు, బౌద్ధ మతస్థులకే కుల హక్కులు
- ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**

మతమార్పిడికిసంబంధించి సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. మతం మారిన ఎస్సీలకు ఆ హోదా ఉండదని స్పష్టం చేసింది. క్రిష్టియన్‌లోకి మారిన వారికి ఎస్సీ కింద లభించే వెసలుబాటు ఉండదని తేల్చింది. మతం మారితన తరవాత అట్రాసిటీ చట్టం కింద కేసులపై సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. క్రైస్తవంలోకి మారిన వారు ఎస్సీ హక్కులు పొందలేరని స్పష్టం చేసింది. హిందువులు, బౌద్ధులు, సిక్కులు మాత్రమే ఆ హక్కులు పొందుతారని పేర్కొంది. ఈ వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టు సమర్థించింది. ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ చింతాడ ఆనంద్ అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై అత్యున్నత న్యాయస్థానం విచారణ చేపట్టి.. మంగలశారం తుది ఉత్తర్వులు

మిగతా 2వ పేజీలో..



# కాంగ్రెస్‌తో యుద్ధం చేయలేను!

- జీవన్‌రెడ్డితో ఫలించని పిసిసి చీఫ్ దౌత్యం
- పార్టీ వీడొద్దని కోరిన మహేశ్ గౌడ్
- నిర్ణయం ఎవరి చేతుల్లోనూ లేదన్న జీవన్ రెడ్డి
- తనను పార్టీలో కావాలనే దూరం పెట్టారని ఆవేదన
- నేడు పార్టీ కార్యకర్తలతో భేటీకి పిలుపు

**జగిత్యాల, నీలగిరివార్త :**

తన పదేళ్ల ఒంటరి పోరును పార్టీ అధిష్ఠానం చిన్నచూపు చూసిందని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పీసీసీ చీఫ్ పదవి రాకున్నా.. పార్టీ అధికారంలోకి వచ్చినందుకు సంతోష పడ్డానన్నారు. మంగళవారం జగిత్యాలలోని తన నివాసానికి పార్టీ అధిష్ఠానం పంపిన దూతలతో సమావేశమయ్యారు. ఈ సమావేశం అనంతరం జీవన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాల్లో తనది పూల బాట కాదని.. ముళ్ల బాట అని స్పష్టం చేశారు. పీసీసీ చీఫ్ కాబట్టి రేవంత్ రెడ్డికి ముఖ్యమంత్రి,

మిగతా 2వ పేజీలో..





2 లో..

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

- అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బీఆర్ఎస్ ఆందోళన

# ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన

- ఏం తప్పు చేశామని అంతలా విమర్శలు
- విద్యార్థులకు అల్పాహారం ఇవ్వడం తప్పా
- మహిళలను కోటీశ్వరులను చేయాలనుకోవడం తప్పా
- బీమా పథకంలో ఆదుకోవాలనుకోవడం సరికాదా
- బడ్జెట్ ప్రతులు చించి ఎందుకు పారిపోయారు
- గతంలో అసెంబ్లీలో మాట్లాడే పరిస్థితి ఉండేదా
- బడ్జెట్‌పై చర్చకు సమాధానంలో బిఆర్ఎస్‌పై భట్టి చురకలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**

బడ్జెట్‌లో మేం ఏం తప్పు చేశామని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు ఉదయం అల్పాహారం ఇవ్వడాన్ని కూడా ఓర్వలేకపోతే ఎలా? అని ప్రశ్నించారు. బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో ఆయన మాట్లాడుతూ కుటుంబాలకు బీమా సౌకర్యం కల్పించడం నేరమా అని నిలదీశారు. కుటుంబంలో పెద్ద మరణిస్తే.. ఆ కుటుంబ పరిస్థితి తలకిందులైపోతుంది. అలాంటి కుటుంబాలకు ఆర్థిక సమస్యలు ఉండకూడదని బీమా కల్పించాం. సంక్షేమ పథకాల గురించి చెబుతుంటే.. వినడానికి బీఆర్ఎస్‌కు సమయం లేదా? క్యాష్‌లెస్ హెల్త్ కార్డులు కావాలని ఉద్యోగులు పదేళ్ల నుంచి అడుగుతూనే ఉన్నారు. గతంలో వారు మాట్లాడేందుకు కూడా

మిగతా 2వ పేజీలో..



# మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే మంచిది

- గతంలోనే హైకమాండ్ హామీ ఇచ్చింది
- మరోమారు పదవిపై పెదవి విప్పిన రాజగోపాల్

2 లో..

# కరెంట్ బండ్లకు 20శాతం డిస్కౌంట్

- పెద్ద ఎత్తున ఈవీ ఛార్జింగ్ సెంటర్లు ఏర్పాటు
- ముందుకు వచ్చిన మహీంద్రా తదితర కంపెనీలు
- రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**

హైదరాబాద్ నగరంలో వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలంగాణ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అందుకోసం ఎలక్ట్రిక్ వాహనాలు (ఈవీ) తీసుకువస్తున్నట్లు తెలిపారు. రూ.1000 కోట్ల ఆదాయం నష్టమైనా ఈవీ వాహనాలు తీసుకొస్తున్నామని వివరించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకర్లతో మాట్లాడుతూ కాలుష్యాన్ని నివారించాలనే ఉద్దేశ్యంతోనే ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చామన్నారు. తెలంగాణ ప్రభుత్వంలో పని చేస్తున్న ఉద్యోగులకు ఈవీ వాహనాలపై 20 శాతం డిస్కౌంట్ ఇస్తున్నామని ప్రకటించారు. తెలంగాణ కాలుష్య రహిత రాష్ట్రంగా ఉండాలని ప్రయత్నిస్తున్నామని.. అందుకోసం ఈ ప్రయత్నం తీసుకువచ్చామని మంత్రి పొన్నం తెలిపారు. ఈవీ ఆటోలతోపాటు బస్సులను తీసుకువస్తున్నామన్నారు. నగరాన్ని క్యూర్

మిగతా 2వ పేజీలో..

# జీహెచ్ఎంసీ అభివృద్ధికి రూ.15వేల కోట్లు

- మేడ్చెల్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్న మల్లారెడ్డి
- అసెంబ్లీలో సమాధానం ఇచ్చిన మంత్రి దుద్దిళ్ల



**హైదరాబాద్, నీలగిరివార్త :**

బిఆర్ఎస్ ప్రభుత్వం మొదలు పెట్టిన పనులకు తాము నిధులు మంజూరుచేశామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మున్సిపల్‌శాఖ అభివృద్ధికి సంబందించి.. సిఎం రేవత్ రెడ్డి ఓ ప్రణాళికను తీసుకున్నారన్నారు. అసెంబ్లీలోలో సభ్యులు అడిగిన ప్రశ్నల సందర్భంగా శ్రీధర్ బాబు మున్సిపల్ శాఖ అభివృద్ధికి సంబందించిన విషయంపై మాట్లాడారు. జిహెచ్ఎంసి అభివృద్ధికి రూ.15వేల కోట్లు మంజూరు చేశామని, రూ. 122 కోట్లు మాత్రమే ఖర్చు చేశారని ఎమ్మెల్యేలు చెప్పారని తెలియజేశారు. 2016లో ఎస్ఆర్ డిపిని తీసుకువచ్చారని, ట్రాఫిక్ రద్దీని దృష్టిలో పెట్టుకుని అభివృద్ధి చేస్తున్నామన్నారు. 15 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని శ్రీధర్ బాబు పేర్కొన్నారు. జవహర్ నగర్ ప్రాంతం తన గుండెకాయ అని మంత్రి మల్లారెడ్డి తెలిపారు. హైదరాబాద్ చెత్త అంత అక్కడే వేస్తున్నారని అన్నారు. జవహర్ నగర్ డంపింగ్ యార్డ్

మిగతా 2వ పేజీలో..

# త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

- కొనుగోలుదారు అఫిడవిట్ ఇస్తే సరిపోతుంది
- దరఖాస్తుదారులకు మేలు జరిగేలా జీఓ76
- శాసనమండలిలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి




**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో 2020 నుంచి పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను వీలైనంత త్వరితగతిన పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటించారు. శాసనమండలి సభ్యులు నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇస్తూ, ఆనాటి బి.ఆర్.ఎస్. ప్రభుత్వం సాద బైనామాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించిందని,కానీ 2020 ఆర్ఓఆర్ చట్టం పరిష్కారం మార్గం చూపించలేదన్నారు. భూ భారతి చట్టంలో ఈ సమస్యకు పరిష్కారం చూపించడం జరిగిందని, అయితే కొనుగోలుదారుఅమ్మకందారు ఇద్దరి నుంచి అఫ్ఫిడవిట్ తీసుకోవాలన్న నిబంధనను పొందుపరచడం వల్ల క్షేత్రస్థాయిలో సమస్యలు ఎదురవుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని కొనుగోలుదారు నుంచి మాత్రమే అఫిడవిట్ తీసుకోవాలని నిర్ణయించా మని, ఈ మేరకు జీ.ఓ. 76 ను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో 9 లక్షలకు పైగా దరఖాస్తును పెండింగ్ లో ఉన్నాయని, వీటన్నింటికీ పరిష్కారం లభించబోతుందని తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలకు 5 గ్రామాల్లో ప్రయోగాత్మకంగా రీ సర్వే నిర్వహించామని, ఇందులో ప్రతీ సర్వే నెంబర్‌కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ కేటాయించడం

మిగతా 2వ పేజీలో..

# సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

**అమరావతిలో ఫిలిం సిటీ వ్యవహారాలపై చర్చ**



**అమరావతి, నీలగిరివార్త :**

అమరావతిలో త్వరలోనే ఏపీలో భారీ సినీ స్టూడియోలు లేదా అంతర్జాతీయ స్థాయి ఫిలిం సిటీ నిర్మాణంపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం కనిపిస్తోంది. మంగళవారం గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న సంజయ్ దత్ బృందం నేరుగా వెలగపూడిలోని సచివాలయానికి వెళ్లి ముఖ్యమంత్రిని కలిశారు. గత ఫిబ్రవరిలో ముంబై వేదికగా మంత్రి నారా లోకేశ్‌తో జరిగిన చర్చల కొనసాగింపుగానే ఈ పర్యటన సాగుతున్నట్లు తెలుస్తోంది. సంజయ్ దత్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన ముగ్గురు కీలక ప్రముఖులు ఈ భేటీలో పాల్గొన్నారు. గౌరవ్ దూబే , కునాల్ పటేల్, అనుజ్ కుమార్ వీరిలో ఉన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ఒక భారీ ఫిలిం సిటీ లేదా సినిమా హబ్ అవసరం ఉంది. గతంలో లోకేశ్‌తో జరిగిన భేటీలో సంజయ్ దత్‌ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపారు. ఈ

మిగతా 2వ పేజీలో..

## లొంగిపోయిన మావోయిస్ట్ పాపారావు



**బీజాపూర్, నీలగిరివార్త :** మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య పోలీసుల ఎదుట లొంగిపోయాడు. 17 మంది అనుచరులతో బీజాపూర్ ఎస్పీ ఎదుట లొంగిపోయాడు. లొంగిపోయిన వారిలో 10 మంది పురుషులు, 8 మంది మహిళలు ఉన్నారు. వారి నుంచి భారీగా ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ఉంది. అతడిపై 50 కేసులు ఉన్నాయి. సుక్మా జిల్లా కలెక్టర్ అపహరణ ఉదంతంలో పాపారావు కీలక పాత్ర పోషించాడు. 76 మంది భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన ఘటనలోనూ ఇతడి హస్తం ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు.

# నిరంతర యజ్ఞంలా సీఎం కప్

- తెలంగాణ మట్టిలో మాణిక్యాలను గుర్తిస్తాం
- క్రీడల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం
- సీఎం కప్ ముగింపు వేడుకల్లో మంత్రి వాకిటి శ్రీహరి

**హైదరాబాద్, నీలగిరివార్త :**

తెలంగాణ మట్టిలోని మాణిక్యాల క్రీడా ప్రతిభను సానపెట్టేందుకే సీఎం కపూర్ పోటీ నిర్వహించామని ఇది ఒక నిరంతర కార్యక్రమంలో గా కొనసాగిస్తామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఎల్బీ ఇండోర్ స్టేడియంలో రెండవ విడత సీఎం కప్ పోటీల ముగింపు ఉత్సవాలు రాష్ట్ర స్థాయి వివరాలు ఛాంపియన్షిప్ టీమ్లకు ప్రొసీల బహుకరణ మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్న మట్టిలో మాణిక్యాలను గుర్తించేందుకే రెండు విడతలుగా సీఎం క పోటీలను ఘనంగా నిర్వహిస్తున్నామని ఒక నిరంతర పక్రియ లాగా దీనిని ప్రతి సంవత్సరం కొనసాగిస్తామని తెలిపారు. క్రీడల్లో విజయం సాధించాలంటే కేవలం ప్రభుత్వ ప్రోత్సాహం మాత్రమే క్రీడాకారులకు కృషి పట్టుదల ఉండాలని అప్పుడు మాత్రమే క్రీడాకారులు చాంపియన్లుగా తీర్చిదిద్దబడతారని తెలిపారు. యువ క్రీడాకారులకు



సైనా నెహ్వాల్ వంటి క్రీడాకారుల జీవితం స్ఫూర్తి కావాలని ఆయన అన్నారు.÷ఖఎం క పోటీలో పాల్గొన్న క్రీడాకారుల ప్రతించి వారికి స్పోర్ట్స్ స్కూల్లో అకాడమి లలో అవసరమైతే ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తామని తెలిపారు.

# డిజిటల్ యుగంలోనూ ఆకాశవాణి పాత్ర సుస్థిరం

### ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్



**హైదరాబాద్, నీలగిరివార్త :** వేగంగా మార్పు చెందుతున్న డిజిటల్ యుగంలోను ఆకాశ వాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించు కున్నాయని, ఆకాశవాణి డైరెక్టర్ జనరల్, శ్రీ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు. సంప్రదాయ రేడియో వార్తా ప్రసారంతో పాటు సోషల్ మీడియాలోనూ ప్రత్యేకత చాటుకుంటుం దని చెప్పారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాదులోని కవాడీగూడ సిజిఓ టవర్స్ కాన్ఫరెన్స్ హాల్లో పార్ట్‌టైమ్ కరస్పాండెంట్స్, క్యాజువల్ న్యూస్ ఎడిటర్స్, న్యూస్ రీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆకాశవాణి హైదరాబాద్ రీజినల్ న్యూస్ యూనిట్ హెడ్, డిప్యూటీ డైరెక్టర్ ఓ÷ూ మహేష్ అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఆకాశవాణి తన కరస్పాండెంట్లకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి వృత్తి మెళకువలను పెంపొంది స్తుందని అన్నారు. సోషల్ మీడియా ఒత్తిడితో వార్తలను తక్షణమే ప్రసారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా, విశ్వసనీయతను పోగొట్టుకోకుండా, ఆ సవాలును అధిగమించాలని రాజీవ్ కుమార్ జైన్ కరస్పాండెంట్లకు సూచించారు. తాము సేకరించిన సమాచారాన్ని పరిశీలించి, నిర్ధారించుకోవాల్సిన బాధ్యత కరస్పాండెంట్లపై ఉందన్నారు.

## రాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం

### అర్హులైన జర్నలిస్టులకు కార్డులు మంజూరు



**హైదరాబాద్, నీలగిరివార్త :** హైదరాబాదులోని ఎఫ్‌డీసీ బోర్డు రూమ్‌లో ఈ రోజురాష్ట్ర మీడియా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం జరిగింది. ప్రెస్ అకాడమి, ఎస్ఎంఏసీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి, సమాచారపౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్, ఎస్ఎంఏసీ కో-చైర్‌పర్సన్ సీహెచ్ ప్రియాంకతో కలిసి అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. అక్రిడిటేషన్ కోసం జర్నలిస్టులు సమర్పించిన దరఖాస్తులను కమిటీ సభ్యులు సమగ్రంగా పరిశీలించారు. జర్నలిస్టుల నుంచి అందిన ప్రతి దరఖాస్తును కమిటీ సభ్యులు క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను మంజూరు చేశారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం అర్హులైన వారికి అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తామని, అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు కార్డు మంజూరులో ఎలాంటి లోపం ఉండదని స్పష్టం చేశారు. అక్రిడిటేషన్ కమిటీ సమావేశాన్ని వచ్చే నెల మొదటివారంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంకా దరఖాస్తు చేసుకోని అర్హులైన జర్నలిస్టులు ఆన్‌లైన్ ద్వారా తమ దరఖాస్తులను సమర్పించాలని సూచించారు. జిల్లాల వారీగా కలెక్టర్లు పంపే 'జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ (డీఎంఏసీ)' ప్రతిపాదనలను కూడా పరిశీలించి ఆమోదం తెలుపుతుందని వెల్లడించారు. ఈ మేరకు జిల్లా స్థాయిలో అక్రిడిటేషన్ పక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్లను కోరారు.

## సిఎం చంద్రబాబుతో సంజయ్ దత్ భేటీ

మొదటిపేజీ తరువాయి..

ఫిలిం సిటీని అమరావతి పరిసరాల్లో లేదా విశాఖపట్నంలో ఏర్పాటు చేసే అంశంపై చర్చలు జరుగుతున్నట్లు సమాచారం.సినిమా షూటింగ్‌లకోసం ఏపీని ఒక గమ్య స్థానంగా మార్చడానికి ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, మౌలిక సదుపాయాలపై సీఎం చంద్రబాబు దత్ బృందానికి వివరించినట్లు తెలుస్తోంది. ఏపీలో సినిమా ఇండస్ట్రీ అవసరమైనలొకేషన్లు పుష్కలంగాఉన్నాయి. సంజయ్‌దత్ వంటి అగ్రనటులు ఇక్కడ స్టూడియోలు లేదా ఫిలిం సిటీలను నిర్మిస్తే స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుంది.బాలీవుడ్, సౌత్ సినిమాల కలయికతో ఏపీ సినీ హబ్‌గా మారుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

# పిజి వైద్యసీట్ల కౌన్సిలింగ్ పొడిగింపు అసాధ్యం

### తేల్చి చెప్పిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** తెలుగు రాష్ట్రాల్లోని పీజీ వైద్య విద్యార్థులకు, ముఖ్యంగా మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం ఎదురుచూస్తున్న వారికి సుప్రీంకోర్టు తీర్పు పెద్ద షాక్‌గా మారింది. పీజీ వైద్య సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సెలింగ్ గడువును పొడిగించే ప్రసక్తే లేదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. మిగిలిపోయిన పీజీ వైద్య సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ గడువును పొడిగించాలని దాఖలైన పిటిషన్లను జస్టిస్ పీఎస్. నరసింహ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. నేషనల్ మెడికల్ కమిషన్ వాదనలతో ఏకీభవిస్తూ కోర్టు ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఏడు రౌండ్ల కౌన్సెలింగ్ నిర్వహించామని, ఇంతకంటే ఎక్కువ రౌండ్లు నిర్వహించడం సాధ్యం కాదని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కౌన్సెలింగ్ పక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తే విద్యా క్యాలెండర్ దెబ్బతింటుందని, ఇది వైద్య విద్య నాణ్యతపై ప్రభావం చూపుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రతి సంవత్సరం కొన్ని సీట్లు మిగిలిపోవడం సహజమేనని, ముఖ్యంగా ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో అధిక ఫీజుల కారణంగా సీట్లు మిగిలిపోతాయని న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఈ కేసులో ఎన్ఎంసీ తన నివేదికను సమర్పిస్తూ కౌన్సెలింగ్ పొడిగింపును తీవ్రంగా వ్యతిరేకించింది. మిగిలిపోయిన సీట్లలో అత్యధికం ప్రైవేట్ మెడికల్ కాలేజీలకు చెందినవేనని, ప్రభుత్వ సీట్లు దాదాపు భర్తీ అయ్యాయని వివరించింది. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుల ప్రకారం, నిర్దేశించిన తేదీ దాటిన తర్వాత అడ్మిషన్లు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమని స్పష్టం చేసింది. ఈ తీర్పుతో సీటు వస్తుందని ఆశపడిన వందలాది మంది విద్యార్థులు ఈ విద్యా సంవత్సరానికి అవకాశం కోల్పోయారు.

## విజయవాడ హైవేలో ఎలివేటెడ్ కారిడార్

### అసెంబ్లీలో వెల్లడించిన మంత్రి కోమటిరెడ్డి

**హైదరాబాద్, నీలగిరివార్త :** రాష్ట్రంలో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం అధికా ప్రాధాన్యం ఇస్తోందని ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వ వార్షిక ప్రణాళికలో చేర్చిన తర్వాత డీపీఆర్ తయారు చేస్తారని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ట్రాఫిక్ రద్దీగా ఉందని, రామోజీ ఫిల్మ్ సిటీ దాటిన తర్వాత ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు కావాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో.. ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంపై నారాయణరెడ్డి ప్రశ్నించారు. తన నియోజకవర్గంలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయని తాండూరు ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఎల్బీనగర్ దాటిన తర్వాత పనామా వద్ద ఫ్లై ఓవర్ మంజూరు చేయించినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. విజయవాడకు రెండు, మూడు గంటల్లో చేరే విధంగా.. డబుల్‌డెక్కర్ రోడ్డును మంజూరు చేయించుకున్నామన్నారు.

# మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కే మంచిది

- గతంలోనే హైకమాండ్ హామీ ఇచ్చింది
- మరోమారు పదవిపై పెదవి విప్పిన రాజగోపాల్



**హైదరాబాద్, నీలగిరివార్త :**

కాంగ్రెస్ హైకమాండ్ తనకు మంత్రి పదవి ఇస్తామని గతంలో హామీ ఇచ్చిందని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి గుర్తు చేశారు. తనకు పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. తనకు గతంలో హామీనిచ్చిన అధిష్టానం ఇపుడు ఏం చేస్తుందో తెలియదన్నారు. నేను మంత్రి పదవి కోసం పాకులాడడం లేదు. ఏ పదవి లేకున్నా రాజగోపాల్ రెడ్డికి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందన్నారు. నాకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నా లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమన్నారు. తనకు రేవంత్ రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని.. నిన్న ముఖ్యమంత్రితో ప్రత్యేక భేటీ లేదు, ఎదురుపడితే పలకరించుకున్నామని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఇవాళ కేటీఆర్‌తో కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడా నన్నారు.మంత్రి పదవి ఇస్తామని కాంగ్రెస్ అధిష్ఠానం గతంలో కూడా హామీ ఇచ్చిందని వ్యాఖ్యానించారు. హై కమాండ్ ఇప్పుడు ఏం చేస్తుందో తెలియదని చెప్పుకొచ్చారు. తాను మంత్రి పదవి కోసం పాకులాడటం లేదని పేర్కొన్నారు. ఏ పదవి లేకున్నా తనకి ప్రజల్లో తగిన గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. తనకు మంత్రి పదవి ఇస్తే కాంగ్రెస్‌కి, రాష్ట్ర ప్రభుత్వానికి మంచిపేరు వస్తుందని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే తన లాంటి తెలంగాణ ఉద్యమకారుల సేవలు అవసరమని తెలిపారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డితో ఎలాంటి ఇబ్బంది లేదని క్లారిటీ ఇచ్చారు. నిన్న సీఎంతో ప్రత్యేకంగా ఏం భేటీ లేదని, ఎదురుపడితే పలకరించుకున్నామని చెప్పారు. మాజీమంత్రి కేటీఆర్‌తో ఇవాళ కూడా సాధారణంగా అన్ని విషయాలపై మాట్లాడానని వివరించారు. 2018 ఎన్నికల్లో 88 సీట్లు వచ్చిన తర్వాత కూడా 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను తీసుకోవడం తప్పని కేటీఆర్‌కు చెప్పానని కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# గ్యాస్ కొరతపై నిజాలు చెప్పండి

### అసెంబ్లీ గన్‌పార్క్ వద్ద బిఆర్ఎస్ ఆందోళన

**హైదరాబాద్, నీలగిరివార్త :**

రాష్ట్రంలో నెలకొన్న గ్యాస్ కొరతపై బీఆర్ఎస్ సభ్యులు నిరసన తెలిపారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో ముందుగా గన్‌పార్క్‌వద్దకు చేరుకున్న బీఆర్ఎస్ సభ్యులు గ్యాస్ సిలిండర్ల ప్లకార్డులతో నిరసన తెలిపారు. పెరిగిన ధరలపై ఆందోళన వ్యక్తం చేశారు. అవే ప్లకార్డులతో అసెంబ్లీకి వెళ్లారు. గ్యాస్ కొరత లేదని చెబుతూనే హోటళ్లు, చిరు వ్యాపారులకు వాణిజ్య సిలిండర్ల సరఫరాను నిలిపివేయడంపై సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. గ్యాస్ కొరత కారణంగా సాధారణ ప్రజానీకంతోపాటు చిరు వ్యాపారులు, హోటల్ వ్యాపారంపై ఆధారపడిన లక్షలాది మంది ఉపాధికి తీవ్ర విఘాతం కలిగిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి గ్యాస్ సరఫరా సంక్షోభంపై ప్రజలకు నిజాలు చెప్పాలని డిమాండ్ చేశారు. యుద్ధం ప్రారంభమయ్యాక ఎల్‌పీజీ సిలిండర్ల కోసం



గ్యాస్ ఏజెన్సీల వద్ద చాంతాడంత లైన్లు కనిపిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. గ్యాస్ కొరత లేదని కేంద్ర ప్రభుత్వం ప్రజలకు నమ్మబలుకు తోందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో మాత్రం గ్యాస్ కొరత తీవ్రంగా ఉందని చెప్పారు. కొరత లేదని కేంద్రం, సప్లయి లేదని రాష్ట్రం ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు.

# ప్రజల సంక్షేమం లక్ష్యంగా పాలన

మొదటిపేజీ తరువాయి..

భయపడే పరిస్థితి కల్పించారు. గతంలో నేను ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వలేదు. డిప్యూటీ సీఎం హోదాలో బడ్జెట్ ప్రవేశ పెడితే.. బడ్జెట్ పత్రాలు చించి సభనుంచి వెళ్లిపోయారు. బీఆర్ఎస్ సభ్యులు చెప్పిందే మేం వినాలి.. వినకపోతే మేం వెళ్లిపోతామంటున్నారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని చులకనగా చూడకండి అంటూ భట్టి చురకలంటించారు. రైతు భరోసాపథకాన్ని బీఆర్ఎస్ ఎన్నికల స్కీమ్‌గా మార్చుకుంది. 2018లో ప్రజలు ఓట్లేసేందుకు క్యూలైన్‌లో ఉండగా.. రైతు భరోసా నిధులు జమచేశారు. మేం ఎప్పుడూ ఎన్నికల కోసం రైతు భరోసా నిధులు జమచేయలేదు. రైతులు పండించిన ధాన్యానికి క్వింటాకు రూ.500 అదనపు బోనస్ ఇస్తున్నాం. రైతులకు ఉచిత కరెంట్ పథకం పేటెంట్ హక్కు మాదే. వ్యవసాయాన్ని పండగలా చేసిందే కాంగ్రెస్. మా ప్రభుత్వం రాగానే రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసింది. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగకూడదన్నదే బీఆర్ఎస్ ఆలోచన అంటూ దుయ్యబట్టారు. మహిళలను కోటీశ్వరులను చేయాలన్నదే మా లక్ష్యం అని భట్టి అన్నారు.ఈ క్రమంలో భట్టి ప్రతి పక్ష బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పదేళ్ల పాటు అధికారంలో ఉండి ప్రజలను, ఉద్యోగులను నిర్బంధించిన వారు.. ఇప్పుడు ప్రజా సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన బ్జడెట్‌ను వినే ఓపిక లేక సభ నుంచి వెళ్ళిపోవడం వారి అహంకారానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు.

# కాంగ్రెస్‌తో యుద్ధం చేయలేను!

మొదటిపేజీ తరువాయి..

సీఎల్పీ లీడర్ కాబట్టి భట్టి విక్రమార్కకు డిప్యూటీ సీఎం పదవి ఇచ్చారన్నారు. కానీ తాను శాసన మండలిలో నేతను అని ఈ సందర్భంగా జీవన్ రెడ్డి గుర్తు చేశారు. మరి తనకెందుకు అన్యాయం చేశారంటూ కాంగ్రెస్ అధిష్ఠానం పెద్దలను ఈ సందర్భంగా జీవన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు. పార్టీ ఫిరాయింపుల్లో మనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదర్శం కాదు కదా? అంటూ కాంగ్రెస్ నేతలకు ఆయన చరకలంటించారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలు ఏమిటి? మనం చేస్తున్నదేమిటంటూ రాష్ట్రంలోని పార్టీ నేతలను ఈ సందర్భంగా ఆయన సూటిగా నిలదీశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కె.సి.వేణుగోపాల్ వంటి నేతలు ఇచ్చిన హామీ అమలు కాకపోతే పార్టీ ఎందుకంటూ జీవన్ రెడ్డి ఈ సందర్భంగా కొంత అసహనం వ్యక్తం చేశారు. అధిష్ఠానం తనను బుజ్జగించలేదని చెప్పారు. తాను పార్టీ వీడి వెళ్తున్నానని తెలిసి.. అలా వచ్చి వెళ్లారంటూ కాం



గ్రెస్ ప్రతినిధుల రాకపై జీవన్ రెడ్డి స్పందించారు.కాంగ్రెస్ పార్టీని వీడొద్దని మాజీ మంత్రి జీవన్‌రెడ్డిని కోరామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. జగిత్యాలలో జీవన్‌రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావెవత్‌తో కలిసి ఆయన సమావేశమయ్యారు.సుదీర్ఘమైన రాజకీయ చరిత్ర, 43 ఏళ్ల అనుభవం ఉన్న నాయకుడు జీవన్‌రెడ్డి.ఆయన మాకు తండ్రిలాంటివారు. రాజకీయాల్లో ఆయన సీనియర్ నేత. జీవన్‌రెడ్డిని కొన్ని ఇబ్బందులకు గురయ్యారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను వదలుకోదలచుకోలేదు. పార్టీ వీడే అంశంలో పునరాలోచన చేయాలని కోరాం అని మహేశ్‌కుమార్ తెలిపారు.

# త్వరలో 'సాదాబైనామా' పరిష్కారం

మొదటిపేజీ తరువాయి..

జరిగిందన్నారు. త్వరలో హైదరాబాద్ మినహా 32 జిల్లాల్లో ప్రతీ జిల్లలో 70 గ్రామాల్లో భూ సర్వే నిర్వహించాలని నిర్ణయించామని తెలిపారు. దశల వారిగా భూ సర్వే నిర్వహించి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతామని చేలిపారు. ధరణి పోర్టల్ లోసగులను ఆసరాగా చేసుకొని కొంత మంది మీ-సేవ నిర్వాహకులతో కలిసి 3.99 కోట్ల రూపాయల ప్రభుత్వ సొమ్మును కాజేశారని, దీనిపై ఉన్నత స్థాయి కమిటీతో విచారణ జరిపించామని తెలిపారు. తప్పుచేసిన వారి నుంచి ఆ సొమ్మును రికవరీ చేస్తామని ప్రకటించారు. ఇందులో అధికారుల పాత్ర ఉంటే ఏ స్థాయిలో ఉన్నా కూడా ఉపేక్షించబోమని తెలిపారు. శాసన మండలిలో సభ్యులు తాతా మధుసుదన్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఆనాడు ధరణి పోర్టల్ ను నాలుగు గోడల మధ్య ప్రజల అభిప్రాయాలకు వ్యతిరేకంగా అర్ధరాత్రి తీసుకొచ్చారని, దీని వల్లే కొత్తగా భూ సమస్యలు పుట్టుకొచ్చాయని విమర్శించారు. ధరణి పోర్టల్ లో 40, 41 మాడ్యుల్స్ ఉంటే భూ భారతి పోర్టల్ లో 6 కు కుదించామని, ధరణి పోర్టల్ ను అర్ధరాత్రి ఒక్కరోజు మార్చేది కాదని అన్నారు.

# టీబీ పట్ల అప్రమత్తత అవసరం

- వ్యాధి లక్షణాలు గుర్తించి చికిత్స తీసుకోండి
- వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



**హైదరాబాద్, నీలగిరివార్త :**

క్షయవ్యాధిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఇది సమాజానికి పట్టిన చీడ అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్షయవ్యాధి నివారణకు అనేక చర్యలు తీసుకుంటున్నా..మళ్లీ ఇది విజృంభించడం ఆందోళన కలిగిస్తోందని అన్నారు. క్షయ లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం ఉచిత వైద్యం అందిస్తోందని అన్నారు. అంతర్జాతీయ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి మాట్లాడారు. అనుమానం ఉన్న ప్రతి ఒక్కరూ పరీక్షలు చేయించుకోవాలన్నారు. లేకుంటే ఒకరి నుంచి మరొకరికి ఇది వ్యాప్తి చెంది సమాజానికి సవాల్ చేయగలదన్నారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో యువ పల్మనాలజిస్టులు చేపట్టిన చైతన్య కార్యక్రమాన్ని మంత్రి అభినందించారు. ప్రతి ఒక్కరూ ఇలా చైతన్యం చేయడానికి ముందుకు రావాలన్నారు.

# మతం మారితే ఎస్సీలు కారు

మొదటిపేజీ తరువాయి..

జారీ చేసింది. బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెంలో పాస్టర్ చింతాడ ఆనంద్ ఎటువంటి అనుమతులు లేకుండా చర్చి నిర్వహించడంపై అక్కల రామిరెడ్డితో పాటు స్థానికులు అభ్యంతరం తెలిపారు. వారిపై అట్రాసిటీ నిరోధక చట్టం కింద ఆనంద్ కేసు పెట్టారు.ఆ కేసును కొట్టివేయాలంటూ రామిరెడ్డి, స్థానికులు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. చింతాడ ఆనంద్ పాస్టర్‌గా పనిచేస్తుండటంతో క్రైస్తవుడవుతారని రాజ్యాంగం ప్రకారం షెడ్యూలు కులాలకు సంబంధం ఉండదని రామిరెడ్డి తరఫు న్యాయవాదులు వాదనలు వినిపించారు. పుట్టుకతో హిందువు అయినా.. క్రైస్తవం స్వీకరించడంతో ఆనంద్ షెడ్యూల్ కులానికి చెందరని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అట్రాసిటీ చట్టంలోని సెక్షన్లు ఆయనకు వర్తించవని, ఫిర్యాదు చట్ట వ్యతిరేకమని.. తమపై పెట్టిన కేసుకు విచారణార్హత లేదని వాదించారు. రామిరెడ్డి తరఫు న్యాయవాదుల వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. క్రైస్తవ మతంలో కులవ్యవస్థ లేదని పేర్కొంది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలకు చెందిన వారికే ఎస్సీ హక్కులు పొందే అర్హత ఉంటుందని స్పష్టం చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ఆనంద్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. దీనిపై సుప్రీం కోర్టు న్యాయమూర్తులు జస్టిస్ పీకే మిశ్రా, జస్టిస్ అంజరియా ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా ఏపీ హైకోర్టు తీర్పును సమర్థించింది. హిందూ, బౌద్ధ, సిక్కు మతాల్లోని వారు మాత్రమే ఎస్సీ హోదాకు అర్హులని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అలా కాకుండా మతం మారితే ఎస్సీ హోదా రద్దవుతుందని తేల్చి చెప్పింది. క్రైస్తవ మతంలోకి మారి పాస్టర్‌గా పని చేస్తున్న వ్యక్తి ఎస్సీ, ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని స్పష్టం చేసింది. పాస్టర్ ఆనంద్ దశాబ్దానికి పైగా క్రైస్తవంలో ఉన్నారని.. తిరిగి మారలేదని నిరూపణ అయిందని ధర్మాసనం పేర్కొంది.

# దివ్యాంగులకు కాంగ్రెస్ మోసం

మొదటిపేజీ తరువాయి..



అసెంబ్లీలో లోపలికి రానీయండి.. మా లెసిస్లేచర్ పార్టీ ఆఫీస్‌లో కలుద్దాం. వారు బయట రోడ్డు మీద కలవటం కరెక్టు కాదు. కానీ వీళ్లంతా వస్తే మాకేదో ఇబ్బంది అయితది. వాళ్లను వద్దు అని చెప్పి పాసులు కూడా ఇయ్యకుండా సతాయిస్తే వారిని నడిరోడ్డుమీద కలవాల్సిన దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని కేటీఆర్ మండిపడ్డారు. దివ్యాంగుల గురించి కళ్లబొల్లి కబుర్లు చెప్పి ఓట్లు పొంది గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీని మేం ఈ బ్జడెట్ సెషన్‌లో అడుగుతాం.. నిలదీస్తాం. రూ.6 వేల పెన్షన్ ఇంకా ఎందుకివ్వడం లేదు. పక్క రాష్ట్రంలో రూ.6 వేల పెన్షన్ ఇస్తున్నరు. మీరు గద్దెనెక్కిన తర్వాత మూడో బ్జడెట్ ఇది 60 శాతం సమయం అయిపోయిన తర్వాత కూడా ఎందుకు ఇంకా డబ్బులు కేటాయించడం లేదు. నిలదీస్తాం. దీంతోపాటు దివ్యాంగులకు గతంలో మేం డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇచ్చి ఆదుకునే ప్రయత్నం చేసినం. ప్రతీ దాంట్లో కోటా పెట్టి వారిని ఆదుకునే ప్రయత్నం చేశాం. భవిష్యత్‌లో ఇంకా ఎక్కువ చేస్తాం. కానీ ఈ ప్రభుత్వం దివ్యాంగ సోదరసోదరీమణులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు. నేడు ఇందిరాపార్క్ దగ్గర వాళ్లు రిలే నిరాహార దీక్షకు పిలుపునిచ్చారు దానికి కూడా మా మద్దతు ఉంటుంది. పార్టీ నాయకులం కూడా హాజరవుతాం. తప్పకుండా దాన్ని కూడా విజయవంతం చేయాల్సిందిగా దివ్యాంగ సోదరులను విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# కరెంట్ బండ్లకు 20శాతం డిస్కౌంట్

మొదటిపేజీ తరువాయి..

చేయాలని ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఈవీ వాహనాలకు సబ్సిడీ ఇస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. దేశంలోని వివిధ ప్రధాన నగరాలు.. తీవ్ర కాలుష్యంలో చిక్కుకున్న సంగతి తెలిసిందే. వాహనాల నుంచి వెలువడే కాలుష్యం వల్లే ఈ విధంగా తయారవుతున్నాయని ఇప్పటికే పలు అధ్యాయనాల ద్వారా వెల్లడైంది. ఈ నేపథ్యంలో వాహన కాలుష్యాన్ని అరికట్టేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిరు ఢిల్లీ లాగ హైదరాబాద్ కాలుష్యం కావద్దని ఉద్దేశ్యంతో ఈవీ పాలసీ తీసుకొచ్చిందన్నారు. పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం ఈవి పాలసీ తీసుకొచ్చింది..ఈవీ పాలసీ తో జీరో రోడ్ టాక్స్ ,జీరో రిజిస్ట్రేషన్ టాక్స్ మినహాయింపు ఉంటుంది.. దాని ద్వారా దాదాపు వెయ్యి కోట్లు ప్రభుత్వం నష్టపోయిన ఈవీ పాలసీ నీ ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది..ఈవి పాలసీ వచ్చిన తర్వాత ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం భారీగా పెరిగింది.. అందువల్ల ఇటీవల రవాణా శాఖ సమీక్షా సమావేశం లో ప్రభుత్వం ఉద్యోగులకు ప్రోత్సాహం ఇవ్వాలని తయారీ దారులను కోరడం జరిగింది. ప్రభుత్వ సంస్థలకు , హైర్ లేదా డిపార్ట్‌మెంట్లు కొనుగోలు చేస్తే ఈవీ వాహనాలు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు..ఈవి వాహనాలకు అన్ని ప్రాంతాల్లో ఈవి ఛార్జింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడం జరిగింది.. అని అన్నారు.

# జీహెచ్ఎంసీ అభివృద్ధికి రూ.15వేల కోట్లు

మొదటిపేజీ తరువాయి..

సమస్యపై ఆయన ప్రస్తావించారు. ఇన్ చార్జి మంత్రి శ్రీధర్ బాబు అంటే తనకు చాలా అభిమానం అని తెలియజేశారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ ప్లాంట్ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ హయాంలో ఏర్పాటు చేశారని, మేడ్చల్ నియోజకవర్గాన్ని అతలాకుతలం చేశారని విమర్శించారు. జవహర్ నగర్ చెత్తతో రెండున్నర లక్షల మంది అవస్థలు పడుతున్నారని, వాసన భరించలేకపోతున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్యేగా ఎందుకు గెలిచానా అని అనిపిస్తుందని, తనపై కుట్ర పన్నుతున్నారని మల్లారెడ్డి ధ్వజమెత్తారు. మేడ్చల్ అభివృద్ధికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. మేడ్చల్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీ పరిధిలోకి తీసుకొచ్చారు. కానీ, కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ మోరీలు, కరెంటు స్తంభాలు లేవు. జవహర్‌నగర్‌లో చెత్త కొండ పేరుకుపోతోంది. వాతావరణ కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీధరన్నా మీకు దండం పెడతా. మాపై పగపట్టకండి. దయచేసి మేడ్చల్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించండి' అని మల్లారెడ్డి కోరారు. అలాగే గత పదేళ్లుగా రోడ్లు, డ్రైనేజీలు లేవని వ్యాఖ్యానించారు. దీనిపై శ్రీధర్ బాబు స్పందించారు. నిజాలు చెప్పినందుకు మల్లారెడ్డిని అభినందించారు. గత పదేళ్లగా అభివృద్ధి జరగలేదని తాము అంటున్నామని అన్నారు. ఇదిలావుంటే రేవంత్ రెడ్డిని సీఎంని చేసింది తానేనని బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ తప్ప మరెవరూ పవర్‌ఫుల్ నాయకుడు లేరని రెడ్డి సంఘం సమావేశంలో తానే చెప్పానని గుర్తుచేశారు. అసెంబ్లీ లాబీలో మీడియాతో ఆయన చిట్‌చాట్ చేశారు. ఎవరు అవునన్నా, కాదన్నా తాను, రేవంత్ అన్నదమ్ములమేనని చెప్పారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
బుధవారం
25.03.2026

# గిరిజన గురుకులం లో దరకాస్తుల స్వీకరణ

**నీలాగిరి వార్త నారాయణఖేడ్ మార్చ్ 24:**

టీజీ గిరిజన గురుకులం కళాశాలలో ఇంటర్ వీూజ/దీూజ గ్రూపుల్లో కేవలం ఎస్టీ విద్యార్థుల ప్రవేశం కోసం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఖేడ్ ౹ు గురుకులం ప్రిన్సిపాల్ లక్ష్మారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది మార్చి లో టెన్త్ పరీక్షకు హాజరైన విద్యార్థులకు అవకాశం ఉందన్నారు. ఏప్రిల్ 7వ తేదీ లోపు విద్యార్థులు జశీజు,జజు–,2026 లో ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు వెబ్ సైట్ లో ష్ట్రజూం:7/స్త్రషతీవఱర్.వశ్రీఖఅస్త్రుఖఙు.స్త్రశీజ.ఱఅ చేసుకోవాలని సూచించారు. దరఖాస్తుకు ఎలాంటి రుసుము లేదన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి సబ్ కలెక్టర్ ఉమ హారతి

**నీలగిరి వార్త నారాయణఖేడ్ మార్చి 24 :**

మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, మహిళా సాధికారత కేంద్రం మరియు బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పరిధిలో కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా నారాయణఖేడ్ డివిజన్ లో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నారాయణఖేడ్ డివిజన్ సబ్ కలెక్టర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ శ్రీమతి ఉమా హారతి, ఐఏఎస్ గారు మాట్లాడుతూ, మహిళల సాధికారతకు ఉపాధి ఎంతో కీలకమని పేర్కొన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా ఆర్థికంగా స్వావలంబన సాధించగలరని తెలిపారు. ఈ శిక్షణ కేంద్రం మహిళల ప్రతిభను వెలికి తీసి, చిన్న స్థాయి వ్యాపారాలను ప్రారంభించేందుకు దోహదపడుతుందని ఆమె పేర్కొన్నారు.జిల్లా సంక్షేమ అధికారిణి శ్రీమతి కె. లలిత కుమారి గారు మాట్లాడుతూ, మహిళల సంక్షేమం మరియు అభివృద్ధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సాధికారత కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న శిక్షణలు మరియు అవగాహన కార్యక్రమాలు మహిళల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.అదనంగా, ఆడపిల్లల ప్రాముఖ్యతను తెలియజేస్తూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణతో పాటు ఆడపిల్లల సంరక్షణ, ప్రోత్సాహం ఎంత ముఖ్యమో వివరించారు.ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సీడీపీఓ శ్రీమతి ఎన్. సుజాత గారు, జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయకర్త పల్లవి, బాలసదనం సూపరింటెండెంట్ శ్రీమతి విజయ గారు, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, శిక్షణ కేంద్రం సిబ్బంది మరియు స్థానిక మహిళలు, బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కలెక్టరేట్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వినతి

- ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలి......

- ఎండి మజహర్.....

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 24**

మునగాల:తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఏఓ సుదర్శన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎండి మజహర్ నేతృత్వంలో జరిగిన ఈకార్యక్రమంలో ఉద్యమకారుల పెండింగ్ సమస్యలపై చర్చించారు.అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలని, వారి త్యాగాలను గుర్తించి తగిన గౌరవం కల్పించాలని ఈసందర్భంగా కోరారు.అర్హులైన ప్రతి ఉద్యమకారుడికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కమిటీ సభ్యుడు కర్ల విజయరావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా రుద్ర నాగలక్ష్మి నియామకం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 24**

తెలంగాణ చేనేత ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షురాలిగా కోదాడ పట్టణానికి చెందిన రుద్ర నాగలక్ష్మి నియామకం అయ్యారు. హైదరాబాదులో జరిగిన ఆ సంఘ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ నాగలక్ష్మి కి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు కు కృతజ్ఞతలు తెలియజేశారు. పద్మశాలి చేనేత సామాజిక సంక్షేమం కోసం తన శక్తి వంచనా లేకుండా కృషి చేస్తానని తెలిపారు. కాగా ఆమెకి రాష్ట్ర పదవి రావడం పట్ల కోదాడ పట్టణ పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు గొర్రె రాజేష్ సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.




# వేములవాడలో శ్రీరామనవమి కళ్యాణోత్సవానికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు జిల్లా ఎస్పీ

## - రాజన్న జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రాజన్న క్షేత్రంలో ఈ నెల 27న జరగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం సందర్భంగా భారీగా తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు.మంగళవారం రోజున ఆలయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో ఆలయ పరిసరాలు, శివార్చన ప్రదేశం,పార్కింగ్ ప్రదేశాలు పరిశీలించి పలు సూచనలు చేసారు.ఈసారి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నా నేపథ్యంలో భక్తులకు సులభంగా, సౌకర్యవంతంగా దర్శనం కల్పించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలయ పరిసర ప్రాంతాల్లో భద్రతను మరింత కట్టుదిట్టం చేయాలని తెలిపారు.భక్తుల భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు,కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్లు,పార్కింగ్ సదుపాయాలపై , సైన్ బోర్డ్స్ పై ప్రత్యేక దృష్టి సారించి, ట్రాఫిక్ రద్దీని నియంత్రించే విధంగా ప్రణాళికలు అమలు చేయాలని సూచించారు.భక్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్, ఆలయ ఈ ఈ రాజేష్, డి.ఈ రఘునందన్, రామ్ కిషన్ రావు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ పార్కు వద్ద పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్

- వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

- ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో వేములవాడ అభివృద్ధి: 15 లక్షలతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సారథ్యంలో వేములవాడ పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడుతోంది. పట్టణ ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా ఎమ్మెల్యే పర్యవేక్షణలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ఇందులో భాగంగా, వేములవాడ పట్టణంలోని మండల పరిషత్ ఆవరణలో ఉన్న మున్సిపల్ పార్కు వద్ద సందర్శకులు, ప్రజల సౌకర్యార్థం రూ. 15 లక్షల భారీ వ్యయంతో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులతో కలిసి ఈ పనులకు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. పార్కుకు వచ్చే వేలాది మంది సందర్శకులు, ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించి ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఈ నిధులను మంజూరు చేయించారని పేర్కొన్నారు. నాణ్యతతో కూడిన నిర్మాణాన్ని గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

పట్టణంలోని ప్రతి వార్డులో డ్రైనేజీలు, సిసి రోడ్లు, తాగునీటి సౌకర్యాలతో పాటు ఇలాంటి పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం ద్వారా పట్టణ పరిశుభ్రతకు, ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆయన వివరించారు. ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కృషితో వేములవాడ పట్టణం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, ఏఈ అనన్య, టీఓ అన్వేష్, స్థానిక కౌన్సిలర్లు, వివిధ విభాగాల మున్సిపల్



అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్





- వేములవాడ బిఆర్ఎస్వి నాయకులు పోతు అనిల్ ముందస్తు అరెస్ట్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో నేడు నిర్వహించనున్న అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం నేపథ్యంలో వేములవాడ బిఆర్ఎస్వి నాయకులను పోతు అనిల్. రాకేష్ లను పోలీసులు తెల్లవారుజామున వారిని అదుపులోకి తీసుకొని వేములవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు...

పోతు అనిల్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని బిఆర్ఎస్వి తీవ్రంగా ఖండించింది...ఎన్నికల సమయంలో విద్యార్థులకు కేటాయిస్తామని చెప్పిన 15% విద్యాకు నిధులు, 2 లక్షల ఉద్యోగాలు, విద్యా భరోసా కార్డు, అలాగే నిరుద్యోగ భృతి స్కాలర్షిప్ ల విడుదల వంటి చదువుకుంటున్న విద్యార్థినిలకు స్కూటీలు వంటి పలు హామీలను బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విద్యార్థుల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది...

ఈ హామీల అమలు కోసం శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడి చేపట్టాలని నిర్ణయించుకున్న విద్యార్థి నాయకులను ప్రభుత్వం ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేశారు...

అదేవిధంగా, పోలీసులను ఉపయోగించి విద్యార్థి ఉద్యమాలను అణచివేయాలని రేవంత్ సర్కార్ కుట్ర పన్నుతోందని వారు తీవ్రంగా ఆరోపించారు...

విద్యార్థుల హక్కుల కోసం పోరాటం కొనసాగుతూనే ఉంటుంది...

ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు బిఆర్ఎస్వి ఉద్యమం ఆగదు అని విద్యార్థుల పక్షాన నిరంతరం గట్టిగలాన వినిపిస్తామని తెలిపారు.

# దొంగతనాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు

## - తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య

**తాండూరు, మార్చి 24 నీలగిరి వార్త :**

దొంగతనాల నియంత్రణపై ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు తాండూరు డిఎస్పీ నర్సింగ్ యాదయ్య తెలిపారు. మంగళవారం తాండూరు సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాల నియంత్రణపై సబ్ డివిజన్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.తాండూరు సబ్ డివిజన్ లో ఇటీవల నమోదైన దొంగతనాల కేసుల గురించి సంబంధిత తాండూరు సబ్ డివిజన్ లోని పోలీసు అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా ఈ ఏడాది జనవరి నుండి ప్రస్తుత తేదీ వరకు నమోదైన కేసుల గురించి సమీక్షా చేయడం జరిగింది. మొత్తం 12 దొంగతనాల కేసులు నమోదు కాగా, అందులో పగటిపూట దొంగతనం 2, రాత్రి వేళల్లో జరిగిన దొంగతనం 03, పశువుల దొంగతనాలు 02,దృష్టి మళ్లించి దొంగతనాలు 01, సాధారణ దొంగతనాలు 04 జారినట్లు వివరించారు. దొంగతనానికి గురైన సొత్తు మొత్తం విలువ రూ. 5,00,000/- కాగా, ఇప్పటివరకు 7 కేసులలో నేరస్తులను గుర్తించి, వారి నుంచి 1,83,000 రూ. /- విలువైన సొత్తును స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. మిగిలిన కేసులలో కూడా నిందితులను త్వరలోనే పట్టుకొని, చోరీకి గురైన మిగతా సొత్తును స్వాధీనం చేసుకునేందుకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ మేరకు క్షేత్రస్థాయి పోలీసు అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు. సబ్ డివిజన్ పరిధిలో దొంగతనాల అరికట్టడానికి బ్ల్యూ కొల్ట్స్, పెట్రో కార్స్, ఐడి పార్టీ ని మరియు బీట్ డ్యూటీల ద్వారా పోలీస్ అధికారులు నిరంతరం పగలు,రాత్రి పోలీసు పెట్రోలింగ్ విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రాత్రి సమయాలలో దొంగతనాల నివారణకు, శాంతి భద్రతల పరిరక్షణకు సబ్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ఒక నైట్ చెకింగ్



అధికారిని , సబ్ డివిజన్ చెకింగ్ అధికారులను కూడా నియమించి ఎప్పటికప్పుడు గస్తీ అధికారులను పర్యవేక్షించడం జరుగుతుందన్నారు.

# దురంధర్-2 సినిమాను వీక్షించండి

## - పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

## - దురంధర్-2 సినిమాను వీక్షించిన పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మరియు బిజెపి నేతలు

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ప్రతి ఒక్కరూ దురంధర్-2 చిత్రాన్ని వీక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కోరారు. ఈరోజు రామకృష్ణ థియేటర్లో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి సినిమాని వీక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దురంధర్ సినిమా వాస్తవిక జాతీయ భావజాలాన్ని ప్రతిబింబిస్తుందని, సినిమా చూసి పాకిస్తాన్ భారత్ పై చేసిన కుట్రలను యువత గమనించాలని ఆకాంక్షించారు. సినిమా వీక్షించిన వారిలో బిజెపి నాయకులు ఇస్నాతి శ్రీనివాస్,చేగు సుధాకర్ అప్ప, అత్తపురం మహేందర్ రెడ్డి, అనిల్ కుమార్ గౌడ్, కుడుముల బాల్ రాజ్, ఇస్నాతి గంగాదర్,అనేమోని కృష్ణ యాదవ్, గణేష్ నాయక్, కడవత్ రాజు నాయక్,చెవుల బాస్కర్,హన్మంత్,ప్రశాంత్ గౌడ్,వేణు, శ్రావణ్ కుమార్ తదితరులు ఉన్నారు..





# జలమండలి ఎండిని మర్యాదపూర్వకంగా కలిసిన పాశం అశోక్ గౌడ్

**ఎల్బీనగర్ నీలగిరి వార్త (మార్చి 24):**

హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం అశోక్ గౌడ్ మంగళవారం జలమండలి ఎండి అశోక్ రెడ్డిని ఖైరతాబాద్ లోని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.



# నకిలీ డాక్టర్ బాగోతం వెలుగులోకి, కేసు నమోదు చేసిన నేరేడ్మెట్ పోలీసులు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

నేరేడ్మెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మూడు గుళ్ల సమీపంలోని సత్య ఆదిత్య టవర్స్‌లో ఉన్న "అంజాలిక డెంటల్ క్లినిక్" పై మల్కాజిగిరి ఎస్.ఓ.టి పోలీసులు ఆకస్మికంగా దాడి చేశారు.ఆసుపత్రిలో






తనిఖీలు చేపట్టగా, గుప్తా రమేష్ కుమార్ అనే వ్యక్తి ఎలాంటి దీణా అర్హతలు లేకుండా డెంటల్ క్లినిక్ నడుపుతూ రోగులకు చికిత్స చేస్తున్నట్లు గుర్తించారు. తనకు తాను డెంటల్ డాక్టర్‌గా చెప్పుకుంటూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నాడని పోలీసులు తెలిపారు.ఎటువంటి అనుమతులు లేకుండా వైద్యం చేస్తున్నందుకు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# అభివృద్ధికి ఆకర్షితులై.. కాంగ్రెస్ గూటికి 187వ డివిజన్ కీలక నేతలు!

**మల్కాజిగిరి (నీలగిరి వార్త):**

నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గులాబీ పార్టీ వైఖరిపై అసంతృప్తితో ఉన్న పలువురు కీలక నేతలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న 'ప్రజా పాలన', 'ఇందిరమ్మ రాజ్యం' పట్ల ఆకర్షితులై భారీగా చేరికలు కొనసాగుతున్నాయి.ఈ క్రమంలోనే, మల్కాజిగిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతురావు చేపడుతున్న నిరంతర సేవా కార్యక్రమాలకు మద్దతుగా.. 187వ డివిజన్ కాకతీయ నగర్, అంబేద్కర్ నగర్‌కు చెందిన సీనియర్ నేత డాక్టర్ ఎం.ఏ. వహాబ్ తన అనుచరులతో కలిసి అధికారికంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. మైనంపల్లి హన్మంతురావు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.




# తల్లిదండ్రులకు సర్కారు భరోసా

## బిల్లు పరిధిలోకి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజాప్రతినిధులూ
## తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే జీతం నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు కోత
## కుమారులు లేని పక్షంలో ఉద్యోగం చేసే కుమార్తె పోషించాల్సిందే
## కొడుకు మరణిస్తే అత్తమామల బాధ్యత కోడలిదే

**(నీలగిరి వార్త) హైదరాబాద్ న్యూస్**

జన్మనిచ్చిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో నిర్లక్ష్యానికి, నిరాదరణకు గురి కాకుండా కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కన్న బిడ్డలే విధిగా తమ తల్లిదండ్రుల ఆలనా పాలనా చూసే విధంగా రూపొందించిన బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం సోమవారం ఆమోదం తెలిపింది. తల్లిదండ్రులను ఆదరించని ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల వేతనాల నుంచి నెలకు 15 శాతం లేదా రూ.10 వేలు వీటిలో ఏది తక్కువైతే ఆ మొత్తాన్ని వారి తల్లిదండ్రులకు అందజేసే 'తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ యాక్ట్- 2026' బిల్లును ఆమోదించింది. సోమవారం సాయంత్రం అసెంబ్లీలోని కమిటీ హాలు-1లో సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిల్లుకు ఆమోదం లభించింది.

### ముదిమి వయసులో కష్టాలు పడకుండా..

జీవితంలో మంచిగా స్థిరపడిన బిడ్డలు కూడా తమ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తల్లిదండ్రుల భద్రత బిల్లును తెచ్చింది. అస్సాంలో అమలులో ఉన్న ప్రణామ్ చట్టం స్ఫూర్తితో దీనిని రూపొందించారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు మహిళా, శిశు సంక్షేమ శాఖ ఈ బిల్లును సిద్ధం చేసింది. ఈ బిల్లు పరిధిలోకి ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతోపాటు ప్రజా ప్రతినిధులను కూడా తీసుకురావటం గమనార్హం. కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన తల్లిదండ్రులు, వృద్ధుల



సంక్షేమం, నిర్వహణ చట్టం-2007 ప్రకారం తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే పిల్లలు.. నెలకు రూ.10 వేల వరకు తల్లిదండ్రులకు కనీస అవసరాల కింద చెల్లించాలని ఆదేశించే అధికారం ట్రిబ్యునళ్లకు ఉంది. అయితే, ట్రిబ్యునళ్లు అలాంటి ఆదేశాలిచ్చినా.. వాటి అమలు కోసం వృద్ధాప్యంలో అధికారుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కొత్త బిల్లును రూపొందించింది. పిల్లలను తమ వృద్ధ తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేస్తే వారి వేతనాల నుంచి ప్రతి నెలా 15 శాతం లేదా రూ.10 వేలు.. ఇందులో ఏది తక్కువ అయితే ఆ మొత్తం నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాకు మళ్లించే అధికారం ఈ బిల్లు ప్రకారం ప్రభుత్వానికి ఉంటుంది. రాష్ట్రంలోని దాదాపు 10.50 లక్షల ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు ఈ చట్టం పరిధిలోకి వస్తారు. రాష్ట్రంలో పనిచేసే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను కూడా బిల్లు పరిధిలోకి తెచ్చారు. ప్రజాప్రతినిధులు కూడా దీని పరిధిలోకి వస్తారు. దంపతులకు కుమారుడు లేకపోతే ఉద్యోగం చేస్తున్న కుమార్తెలు వారిని పోషించాల్సి ఉంటుంది. కుమారుడు మరణిస్తే ఉద్యోగి అయిన కోడలు పోషించాల్సి ఉంటుంది. కోడలు ఉద్యోగి కాని పక్షంలో కుమారుడికి వచ్చే పెన్షన్ నుంచి అత్తమామలకు కొంత ఇవ్వాల్సి ఉంటుంది. ఈ చట్టం అమలు కూడా ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోనుంది. జిల్లా స్థాయిలో కలెక్టర్లు దీనిని అమలు చేస్తారు. అక్కడ న్యాయం జరగకపోతే రాష్ట్రస్థాయిలో ఉండే కమిషన్‌కు బాధితులు అప్పీల్ చేసుకోవచ్చు. ఈ కమిషన్‌కు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి చైర్మన్‌గా ఉంటారు. బాధ్యతారహితంగా వ్యవహరించే కలెక్టర్లకు సమన్లు జారీచేసే అధికారం కూడా ఈ కమిషన్‌కు ఉంటుంది. ఈ కమిషన్‌కు కొన్ని న్యాయాధికారాలు కూడా కల్పించారు

# నీటిని పొదుపుగా వాడుకోవాలి కోల రవీందర్ ముదిరాజ్

**హైదరాబాద్ నీలగిరి వార్త :**

ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా నీటిగా పొదుపుగా వాడుకొని భవిష్యత్ తరాలకు అందించాలని సామాజికవేత్త పర్యావరణ ప్రేమికుడు పూల రవీందర్ ముదిరాజ్ అన్నారు. సోమవారం ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా సూరారం కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పూల రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపు నీరు జీవనాధారం అని అన్నారు. ప్రతి ఒక్కరు తమ విధిగా ఇంటి ముందు ఇంకుడు గుంతలో ఏర్పాటు చేసుకోవాలని సూచించారు అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ నాగరాజు మహేష్ బాబు ఝాన్సీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రైతులు అంటే కాంగ్రెస్ ప్రభుత్వనికి చిన్న చూపా...?

## మాజీ జెడ్పి చేర్మెన్ దావ వసంత సురేష్

**(నీలగిరి వార్త) జగిత్యాల న్యూస్(మార్చ్ 24):**



జగిత్యాల రూరల్ మండలం హైదర్ పెల్లి గ్రామంలో మొక్కజొన్న పంట కుప్పలను బి అర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించక ఇప్పటి వరకే దాదాపుగా సగం వరకు దళారులకు రైతులు అమ్ముకొని కింటలు 800 రూపాయలు నష్టపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో సరైన సమయానికి ఎరువులు పంపిణీ చేయడం లో విఫలం అయిందని, నకిలీ విత్తనాలు అరికట్టలేక రైతులు తీవ్రంగా నష్టపోయారని మరియు విత్తనాల ధర కూడా విపరీతంగా ఈ ప్రభుత్వంలో పెంచారని ఆరోపించారు. రైతుబంధు రుణమాఫీ చేయలేక కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని తీవ్రంగా మోసం చేసిందని అన్నారు. వర్షాలకు నష్టపోయిన పంట నష్టపరిహారం కూడా చెల్లించలేదని. ప్రభుత్వం వరి పంట తో పాటు మొక్కజొన్న కూడా క్వింటాలకు 500 చొప్పున బోనస్ తో పాటు మద్దతు ధర 2400 రూపాయలు ఇవ్వాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు.

# నేడు పెన్షనర్ల బ్లాక్ డే

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24**

ఆల్ ఇండియా స్టేట్ పెన్షనర్స్ ఫెడరేషన్ పిలుపులో భాగంగా మార్చి 25న పెన్షన్ వాలిడేషన్ యాక్ట్ 2025 రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో పెన్షనర్లు బ్లాక్ డే పాటిస్తూ పెన్షనర్లను వివిధ రకాలుగా విభజించవద్దని గత సంవత్సరం మార్చి 25న పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని రద్దు పరచాలని మండల తహసీల్దారుల ద్వారా ప్రధానమంత్రి కి విజ్ఞాపన పత్రాలని ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బయ్య టి వేణు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలో కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టి కలెక్టర్ ద్వారా ప్రధానమంత్రి కి వినతి పత్రాన్ని ఇవ్వనున్నట్లు తెలిపారు. జిల్లాలోని పెన్షనర్లు అందరూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

# ఉత్తమ ప్రతిభ అవార్డు అందుకున్న డాక్టర్,బి.వసుంధర

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24**

ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బి.వసుంధర కు ప్రతిష్టాత్మకమైన ఉత్తమ ప్రతిభా అవార్డు మంగళవారం మరియు సర్టిఫికెట్‌ను జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా.సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ అందజేశారు. ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమంలో ఈ సత్కారం జరిగింది. క్షయవ్యాధి నిర్మూలన దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడం, రోగులను గుర్తించి వెంటనే చికిత్స అందించడం, వారికి నిరంతర పర్యవేక్షణ కల్పించడం వంటి అంశాల్లో డాక్టర్ వసుంధర విశేష కృషి చేశారు.ప్రత్యేకంగా సుబ్లేడు పీహెచ్‌సీ పరిధిలో క్షయవ్యాధి కేసులను త్వరగా గుర్తించడం, మందుల వినియోగంపై రోగులకు అవగాహన కల్పించడం, పూర్తి కోర్సు పూర్తిచేయించేలా కృషి చేయడం ద్వారా టిబి నియంత్రణలో మంచి ఫలితాలు సాధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. రామారావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్షయవ్యాధి నియంత్రణలో డా,వసుంధర సేవలు ఆదర్శప్రాయంగా ఉన్నాయని కొనియాడారు. ఆరోగ్య సిబ్బంది సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా జిల్లా క్షయవ్యాధి నివారణ అధికారి డా. సుబ్బారావు, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. వేణుమాధవ్ మాట్లాడుతూ క్షయవ్యాధి నిర్మూలనలో ప్రతి ఆరోగ్య కార్యకర్త పాత్ర కీలకమని, డా. వసుంధర వంటి వైద్యులు చూపుతున్న అంకితభావం ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు,




# గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలి


## సామాజిక సేవ కార్యక్రమాలలో ముందు ఉండాలి

## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపు

**శంషాబాద్. మార్చి 24. నీలగిరి వార్త ప్రతినిధి**

లి గౌడ కులస్తులు ఆర్థికంగా రాజకీయంగా ఎదగాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు . శంషాబాద్ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి ఆత్మీయ సమ్మేళనానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే లిప్రకాష్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గౌడ కులస్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గౌడ కులస్తుల అభివృద్ధికి. సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తెలిపారు. గీతా కార్మికుల సంక్షేమానికి గౌడ కులస్తుల అభివృద్ధికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, కుల వృత్తిని నమ్ముకున్న వారికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.సంఘటితంగా ఉండి కుల అభివృద్ధికి కృషి చేయాలని, సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ముద్దగొని వేణు గౌడ్ మాట్లాడుతూ మండలంలోని కార్మికులు. గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థలతోపాటు చట్టసభల్లో మన ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉన్నదని అన్నారు. గౌడ కులస్తులందరూ ఏకతాటిపై ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని వేణు గౌడ్ సూచించారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల గౌడ సంఘం నాయకులు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్. మండల నాయకులు పంతంగి విట్టలయ్య గౌడ్. రాళ్ల బండి పవన్ కుమార్ గౌడ్. కొండ గణేష్ గౌడ్. పెద్ద షాపూర్ సర్పంచ్ దేవులపల్లి సునీత సత్యనారాయణ గౌడ్. పాలమాకుల సర్పంచ్ కోటేశ్వర్ గౌడ్. సుల్తాన్ పల్లి సర్పంచ్ ప్రభాకర్ గౌడ్. జూకల్ సర్పంచ్ రాళ్లబశీడి అయిలమ్మ. మండల నాయకులు ఈదుల నరసింహా గౌడ్. సరికొండ కరుణాకర్ గౌడ్. గుడాల కృష్ణ గౌడ్. పారేపల్లి శ్రీనివాస్ గౌడ్. పిడికిరాళ్ల అశోక్ కుమార్ గౌడ్. సార అంజయ్య గౌడ్. పంతంగి శ్రీనివాస్ గౌడ్. గొరిగే నందరాజు గౌడ్. కాసుల బాలరాజు గౌడ్. నందిగామ రాజశేఖర్ గౌడ్. పవన్ గౌడ్. భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. సంఘం తరపున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఘనంగా సన్మానించి, తమ సమస్యలపై వినతి పత్రం అందజేశారు.






# యాసంగి ధాన్యం కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి

## - కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఉండాలి - జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా

**కరీంనగర్, నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24**

యాసంగి సీజన్ ధాన్యం కొనుగోళ్లకు అధికారులు సన్నద్ధం కావాలని, కొనుగోలు కేంద్రాల్లో అన్ని మౌలిక సదుపాయాలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. ఈ ఏడాది యాసంగి ధాన్యం కొనుగోళ్ల ప్రణాళికపై జిల్లా ధాన్యం కొనుగోలు కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఏడాది యాసంగి సీజన్ లో 2 లక్షల 73 వేల 550 ఎకరాల్లో వరి ధాన్యం సాగైందని తెలిపారు. 6 లక్షల 46వేల 320 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి అంచనా వేస్తున్నామని, 3 లక్షల 67 వేలా 776 మెట్రిక్ టన్నుల ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని అన్నారు. జిల్లాలో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, డిసిఎంఎస్, హాకా ద్వారా 322 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా పౌరసరఫరాలు, కో-ఆపరేటివ్, డి ఆర్ డి ఓ, మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు ఇందుకు సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో తార్పాలిన్, తేమయంత్రాలు, బరువుతూచే యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, డ్రైయర్లు, కాలిపర్స్ వంటి సదుపాయాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన అన్ని వసతులు కల్పించాలని అన్నారు. పూర్తిగా పక్వానికి వచ్చిన ధాన్యం మాత్రమే కోసేలా రైతులకు, హార్వెస్టర్ల యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. రైస్ మిల్లులకు ధాన్యం కేటాయింపు ధాన్యం, రవాణా తదితర ఏర్పాట్లు నిబంధనల ప్రకారం జరగాలని ఆదేశించారు. అకాల వర్షాలకు ధాన్యం తడవకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, లోతట్టు




ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, అడిషనల్ డీసీపీ వెంకటరమణ, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగారావు, పౌరసరఫరాల సంస్థ డిఎం రజనీకాంత్, డి.ఆర్.డి.ఓ శ్రీధర్, డి.సి.ఓ రామానుజాచార్య, డిఎమ్ఓ షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి వినతిపత్రం

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24, పినపాక ప్రతినిధి.**

పినపాక నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈరోజు వినతిపత్రం సమర్పించారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో నెలకొన్న పలు ప్రాధాన్య సమస్యలను వివరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ప్రధాన సమస్యలు మరియు అభ్యర్థనలు,తాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయి. కాలువల వ్యవస్థ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.సిమెంట్ రహదారులు, వీధి దీపాల కొరత,పాత రహదారుల మరమ్మతులు మరియు కొత్త రహదారుల నిర్మాణం అవసరం వ్యవసాయం మరియు భూముల సమస్యలు, పోడు భూముల సమస్యలను పరిష్కరించి, అర్హులైన రైతులకు భూములపై హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక వసతుల మెరుగుదల వైద్య సిబ్బంది & పరికరాల కొరత నివారణ. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి అదనపు తరగతి గదుల నిర్మాణం అవసరమైన సదుపాయాల కల్పన, అంగన్వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు మణుగూరు అభివృద్ధి మణుగూరు మండలంలోని మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఈ వినతిపత్రంపై సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పినపాక నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మణుగూరు.

# శంకర్ పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షయ వ్యాధి దినోత్సవం

## ర్యాలీ నిర్వహించిన ఆసుపత్రి డాక్టర్, సిబ్బంది

**నీలగిరి వార్త ప్రతినిధి, శంకర్ పల్లి;**

ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా మంగళవారం శంకర్‌పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సీ)లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి క్షయవ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, సమయానికి పరీక్షలు చేయించుకోవడం, పూర్తిస్థాయి చికిత్స తీసుకోవడం వంటి అంశాలపై ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు మరియు మందులు అందిస్తోందని తెలియజేయడం జరిగింది. అనంతరం “టిబి ముక్త్ భారత్” లక్ష్యాన్ని సాధించేందుకు పిహెచ్‌సీ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా అవగాహన పెంచాలని, లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేవతి రెడ్డి, టంగుటూరు ఆసుపత్రి డాక్టర్, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు కార్యక్రమం ద్వారా గ్రామంలో టిబి వ్యాధిపై అవగాహన పెంపొందించి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి దోహదపడుతుందని డాక్టర్ తెలిపారు.






# ఘనంగా గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24, పినపాక ప్రతినిధి.**

బూర్గంపహాడ్, వెరిస్క్ అనలిటిక్స్ కంపెనీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో సమరిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలలో అభివృద్ధి కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఫౌండర్ రామ్ కుమార్ హాజరయ్యారు. సుమారు రూ. 3,50,000 వ్యయంతో ఒక అదనపు తరగతి గది మరియు ఒక వాష్‌రూమ్ నిర్మించి విద్యార్థుల వినియోగానికి అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన రామ్ కుమార్, గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించడం సమాజ బాధ్యత అని, ఇలాంటి సేవా కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ లాల్, ఉపాధ్యాయ బృందం మరియు ఇతరులు పాల్గొన్నారు.





# లీగల్ మెట్రాలజీ అధికారితో చర్చించిన కన్స్యూమర్ జిల్లా చైర్మన్ సారిక లింగయ్య

- వినియోగదారుల హక్కులపై స్పష్టమైన వివరణ
- తప్పుడు తూనికలపై ఫిర్యాదు చేయాలని సూచన
- పారదర్శక వ్యాపార విధానాలకు ప్రాధాన్యం

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలోని తునికలు, కొలతల క్యాంపు పరిధిలో వినియోగదారుల హక్కులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ అధికారి సుభాష్‌తో కలిసి కన్స్యూమర్ రైట్స్ జిల్లా చైర్మన్ సారిక లింగయ్య, డిప్యూటీ చైర్మన్ సిహెచ్ దామోదర్ పాల్గొని పలు కీలక అంశాలపై వివరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వ్యాపారులు ఉపయోగించే తూకాలు, కొలత పరికరాలు తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని తెలిపారు. తూకాలు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో సమయానుకూలంగా తనిఖీలు జరిపించుకోవాలని వ్యాపారులకు సూచించారు. వినియోగదారులు కొనుగోలు చేసే ప్రతి వస్తువులో సరైన బరువు, కొలతలు పొందే హక్కు కలిగి ఉన్నారని, ఇది వారి ప్రాథమిక హక్కులలో ఒకటని స్పష్టం చేశారు.అలాగే, ఎక్కడైనా తప్పుడు తూనికలు, తక్కువ కొలతలు లేదా మోసపూరిత చర్యలు గమనించినట్లయితే వినియోగదారులు మౌనంగా ఉండకుండా వెంటనే సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం ఇలాంటి తప్పిదాలకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించడం మాత్రమే కాకుండా, వ్యాపారులు కూడా పారదర్శకంగా వ్యవహరించేలా చేయడమే ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రధమ వర్ధంతి

**- బిషప్ దుర్గం ప్రభాకర్ తెలంగాణ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట రూరల్ మండల కేంద్రం తాళ్లకంపహాడ్ గ్రామం లో గ్రేస్ సీయోను చర్చి నందు స్థానిక పాస్టర్ మరియు మండల అధ్యక్షులు పాస్టర్ యల్క ప్రభాకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ. ఏర్పుల క్రీస్టోఫర్ ఆధ్వర్యంలో హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రధమ వర్ధంతి సందర్భంగా కొవ్వతులతో నివాళులు అర్పించి కుటుంబ ఆధరణకొరకు ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా తెలంగాణ క్రిస్టియన్ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్, సువార్త ఫుల్ గాస్పల్ చర్చ్ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల కో - ఆర్డినేటర్ పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ హతసాక్షి పాస్టర్ ప్రవీణ్ పగడాల గొప్ప క్రైస్తవ వక్త, నిగర్వి, స్నేహశీలి, మృదు స్వభావి, నిరుద్యోగ యువతకు ఆదర్శ ప్రాయుడు అతని సేవలు మరువలేనివనీ, వారు బౌతికంగా మా మధ్యలో లేకపోయినా యావత్ భారతదేశం క్రైస్తవ లోకానికి వారి మరణం తీరనిలోటని,



వారు చిందించిన రక్తం శత్రువులను సహితం కలిసివేశిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ చింత మనిషే, జిల్లా నాయకులు ఉటుకూరి రాజు,సూర్యాపేట గౌరవ సలహాదారులు రెవ. బొక్క ఏలీయా రాజు,సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, తుంగతుర్తి నియోజకవర్గం సీనియర్ నాయకులు సి. హెచ్. కిరణ్ కుమార్, రెవ. పంది మార్క్,యం.రూబెన్, పి. వి. బోయాజ్, కె. లాజర్,యం. క్రిస్టోఫర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులుగా మార్చాల శ్రీనివాస్ శర్మ

**- గౌరవ అధ్యక్షులుగా కురుమేటి బిక్షపతి శర్మ**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘ భవనానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నిధులు కేటాయించి పూర్తి చేయాలని దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కురుమేటి రవి ప్రసాద్ అన్నారు.దేవరకొండ నియోజకవర్గం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నూత నంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కమిటీని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు కుర్మేటి రవి ప్రసాద్ అధ్యక్షతన ఏర్పాటు చేయనైనది నూతన కమిటీ లో గౌరవాధ్యక్షులుగా కురుమేటి బిక్షపతి శర్మ అధ్యక్షులు మార్చాల శ్రీనివాస్ శర్మ కార్యనిర్వహక అధ్యక్షులు వైద్యుల కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శి సురభి కృష్ణమూర్తి శర్మ కోశాధికారి పాల సదాశివశర్మ ఉపాధ్య క్షులు గాదె గిరిధర్ రావు ఆమనగంటి కిరణ్ కుమార్ సలహాదారులుగా నెమ్మి కంటి రమాశంకర్ ప్రభుత్వ న్యాయవాది గట్టు ఇంద్రవరప్రసాద్ భవాని నిర్మాణ బాధ్యతలు కుర్మేటి వంశీకృష్ణ కాంట్రాక్టర్ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో గంపా శశి కుమార్ ఉప్పల శ్రీనివాస్ శర్మ బహుగానం చంద్రశేఖర్ శర్మ



తదితరులు పాల్గొన్నారు.

# క్షయ (టీబీ) రహిత జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపట్టాలి

## - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ .

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

క్షయ వ్యాధి నివారణ, సామాజిక వ్యాప్తి జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పూర్తిస్థాయి నిర్ధారణ పరీక్షల నిర్వహణకు అవసరమైన అన్నీ పరికరాలు, పూర్తి స్థాయి చికిత్స తగిన సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. ప్రపంచ క్షయ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో క్షయ వ్యాధి నిర్మూలన పై గాంధీ పార్క్ నుండి ప్రభుత్వ వైద్య కళాశాల వరకు నిర్వహించిన ర్యాలీని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ రూ.20 లక్షల వ్యయంతో మొబైల్ ఎక్స్ రే మిషన్ కొనుగోలు చేసి వాటి ద్వారా జనవరి 2025నుండి జిల్లా వ్యాప్తంగా 52, 901 మందికి టీబీ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని వీరిలో 1741 మందికి రోగ నిర్ధారణ కాగా 1356 మందికి చికిత్స పూర్తి అయిందని ప్రస్తుతం 385మందికి చికిత్స అందిస్తున్నట్లు వివరించారు. 21 గ్రామ పంచాయితీలను టీబీ ముక్తి గ్రామ పంచాయితీలుగా గుర్తించడం జరిగిందని జిల్లాలో కొత్త కేసులు నమోదవకుండా 21 నుండి 100 టిబి ముక్తి జిపిలుగా, టిబి ముక్తి మండలాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరు టిబి వారియర్ లుగా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో అవగాహన, అనుమానితులకు పరీక్షలు నిర్వహించి లక్ష్య సాధన చేరిన పిహెచ్సీ లకు రూ.లక్ష ప్రోత్సాహకాన్ని, జిల్లాలోని మూడు టీబీ యూనిట్ల అభివృద్ధి కొరకై రూ.3లక్షల చొప్పున కలెక్టర్ ప్రకటించారు. అనంతరం టిబి ముక్తి జీపీలుగా తీర్చిదిద్దిన సర్పంచులను, గ్రామ




కార్యదర్శులను, వైద్య సిబ్బందిని ప్రశంసా పత్రాలతో సన్మానించారు.ఈ కార్యక్ర మంలో డిఎంహెచ్వో డాక్టర్ వెంకట రమణ, ప్రస్తుత ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రసిద్, డాక్టర్ నాజియా తబస్సుమ్, హెచ్వోడిలు డాక్టర్ గురు రాజు, డాక్టర్ ఈశ్వరమ్మ, డాక్టర్ శ్రీకాంత్ భట్, డాక్టర్ జనార్ధన్, పల్మనాలజిస్ట్ డాక్టర్ వెంకట పాపిరెడ్డి, డిప్యూటీ డియంహెచ్ఓలు డాక్టర్ జి చంద్రశేఖర్, డాక్టర్ మాధవ్ కుమార్, ఆర్డిఓ వేణు మాధవ్, వైద్యాధికారులు, ఇతర వైద్య సిబ్బంది. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయాలి

## - సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

స్వతంత్ర సమరయోధులు తెలంగాణ సాయుధ పోరాటయోధులు మాజీ ఎంపీ కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 15వ వర్ధంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవనంలో రేగటి లింగయ్య అధ్యక్షతన జరిగిన పట్టణ కార్యవర్గ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ నిజాం రజాకార్ల పాలనకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చూరికైనా పాత్ర పోషించారు అని అన్నారు. ఈ పోరాట సమయంలోనే ఆయనను అరెస్టు చేసి 5 సంవత్సరాలు పైగా జైల్లో ఉంచారని, నల్లగొండ, చెంచల్ గూడ, ఔరంగాబాద్ వంటి జైల్లో ఆయన శిక్ష అనుభవించారని అన్నారు. ఆయన జైల్లో ఉన్నప్పుడే ఖైదీల హక్కుల కోసం సమ్మెలు నిర్వహించి వాటికి నాయకత్వం వహించారని అన్నారు. ధర్మ బిక్షం శాసనసభ్యునిగా వరుసగా 1952,1957,1962 ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీగా ఎన్నికయ్యారు. పార్లమెంటు సభ్యునిగా రెండు పర్యాయాలు నల్లగొండ నుండి ఎన్నికై చరిత్ర సృష్టించారని కొనియాడారు. ఆయన జీవితం అంతా అణగారిన వర్గాల కోసం కార్మికుల సంక్షేమం కోసం అంకితం చేశారని తెలిపారు. ధర్మ బిక్షం 2011లో మార్చి




26న చనిపోయి నేటికీ 15 సంవత్సరాలు అవుతుందని ఆయన వర్ధంతిని సూర్యాపేటల జిల్లా కేంద్రంలో ధర్మ బిక్షం చౌక్ ఇంజనీరింగ్ కాలేజ్ ఆయన విగ్రహం దగ్గర ఉదయం 10 గంటలకు ఘనంగా నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దంతాల రాంబాబు, చామల అశోక్ కుమార్, పెంద్ర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమించి వ్యాపారాలు చేయొద్దు

**- సూర్యాపేట పట్టణంలో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్.**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

జిల్లా ఎస్పీ నరసింహా ఆదేశాల మేరకు సూర్యాపేట పట్టణంలో ప్రజల, వాహనదారుల సౌకర్యార్థం పట్టణంలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆపరేషన్ రోప్ కార్యక్రమం చేపట్టామని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం అన్నారు. దీనిలో భాగంగా మంగళ వారం కుడ కుడ రోడ్డు లో ఉన్న ఆక్రమణలను మున్సిపాలిటీ అధికారులతో కలిసి తొలగించారు. అలాగే రోడ్డు పై ఉన్న మట్టి కుప్పలు, చెత్తను, రాళ్ళను తొలగించి రోడ్డు సక్రమంగా కనిపించేలా వినియోగించేలా చేశారు. ముఖ్య పట్టణాల్లో ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి, ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది కలగకుండా, ప్రమాదాలు జరగకుండా చేయడం, ఆక్రమణలు, అనధికారిక పార్కింగ్ తొలగించడం, వాహనాలు క్రమపద్ధతిలో వెళ్లడం అరైవ్ - అలైవ్, రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా పట్టణాల్లో ఆపరేషన్ రోప్ స్పెషల్ డ్రైవ్



నిర్వహించాలని ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో చర్యలు చేపట్టామని తెలిపారు.

# కంబాలపల్లి పొగిళ్ల గ్రామాలను సందర్శించిన కలెక్టర్

**చందంపేట దేవరకొండ నీలగిరి వార్త**

చందంపేట మండలంలోని కంబాలపల్లి పొగిళ్ల లో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న భూముల సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని నల్గొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం చందంపేట మండలంలోని కంబాలపల్లి పొగిళ్ల లోని రైతులతో ఆయన మాట్లాడాడు అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, నలగొండ జిల్లా అధికారులు తహసిల్దార్ ఎంపీడీవో తదితరులు ఉన్నారు.



# కట్టకొమ్ముతాండ లో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన సర్పంచ్

**- కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు**

**- కట్టకొమ్ము తండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్**

**దేవరకొండ నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం లోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి ప్రజా పాలన ప్రభుత్వంగా కీర్తించబడుతుందని కట్ట కొమ్ముతాండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ అన్నారు. కట్టాకొమ్ముతాండ గ్రామపంచాయతి లో మొదటి ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో పేదవాడికి ఆర్థికంగా మన ప్రజా ప్రభుత్వం ఆర్థికంగా ఐదు లక్షల రూపాయలను సహాయని అందిస్తున్నటువంటి ప్రజా ప్రభుత్వం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డ్ సన్న బియ్యం రైతు గృహజ్యోతి ఉచిత బస్సు లాంటి ఆరోగ్యారంటీలను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కి ప్రజల ప్రక్షాళన కృతజ్ఞతలు చేస్తున్నట్లు తెలిపారు. దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ కి మరియు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సంపంగి పున్నమ్మ పంచాయతీ సెక్రటరీ బి .శ్రీనివాస్ , ఉప సర్పంచ్ సభావాత్ లక్ష్మి గోవింద్ నాయక్ , మాజీ సర్పంచ్ శివయ్య ,3 వ, వార్డు మెంబర్ సాగర్ నాయక్, నేనావత్ రాజ్ కుమార్, నేనావత్ శంకర్ , సంపంగి గణేష్, రాజు, వెంకన్న ,గోపాల్, అఖిల్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.




# కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 24**

కోదాడ బార్ అసోసియేషన్ ఎన్నికలకు నామినేషన్లను ప్రధాన ఎన్నికల అధికారి పాలేటి నాగేశ్వరరావు, సహాయ ఎన్నికల అధికారి మాధవరపు రామకృష్ణాలు మంగళవారం బార్ అసోసియేషన్ కార్యాలయంలో స్వీకరించారు. అధ్యక్ష పదవికి చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ఒక్కరే నామినేషన్ వేయగా వైస్ ప్రెసిడెంట్ పదవికి ఉయ్యాల నరసయ్య, గాలి శ్రీనివాస్ నాయుడు, గట్ల నరసింహారావు, సంపేట సుధాకర్ జనరల్ సెక్రటరీ పదవికి గట్ల నరసింహారావు, రామిశెట్టి రామకృష్ణ,సంపేట సుధాకర్, జాయింట్ సెక్రెటరీ పదవికి షేక్ జానీ పాషా, కోదూరు వెంకటేశ్వర్లు, లైబ్రరీ సెక్రటరీ పదవికి గాలి శ్రీనివాస్ నాయుడు, పిడతల హనుమంతరావు, ట్రెజరర్ పదవికి కోదూరు వెంకటేశ్వర్లు, ఎండి హుస్సేన్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ పదవికి వెంకటాచలం, హనుమంతరావు, లేడీ రిప్రజెంట్ పదవికి ధనలక్ష్మి, దుర్గ పోటీలోఉన్నారు.వీరితోపాటు 8 ఈసీ మెంబర్ పదవులకు పలువు అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు.



# ఉత్తమ డాక్టర్ అవార్డు పొందిన వి నరేష్

**నీలగిరి వార్త గరిడేపల్లి..**

గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేయుచున్న డాక్టర్ వి నరేష్ ఉత్తమ వైద్యసేవలు అందించినందుకు గాను కలెక్టర్ మరియు డీఎంహెచ్ఓ చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ గా అవార్డును అందుకున్నారు. టిబి ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న కొత్తగూడెం గ్రామంలో గత మూడు సంవత్సరాల నుండి ఒక్క టిబి కేసు కూడా నమోదు కాలేదు కావున కొత్తగూడెం గ్రామాన్ని టిబి ఫ్రీ విలేజ్ గా ప్రకటించడం జరిగింది. అదే విధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదైన టిబి కేసులకు సకాలంలో మందులు అందజేయడం మరియు ఫాలోఅప్స్ చేయించడం, అదేవిధంగా వారికి పౌష్టికాహారం కిట్టును అందజేయడం, క్షయ వ్యాధిని నయం చేయడం అన్ని విభాగాలలో ఉత్తమ ప్రతిభను ప్రదర్శించినందుకు గాను మరియు అన్ని జాతీయ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించినందుకు గాను ఈ అవార్డును అందజేశారు. మరియు కొత్తగూడెం సర్పంచ్ సుధా మరియు కార్యదర్శి లకు ప్రశంసా పత్రమును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిభందనలు ప్రజా భద్రతకోసమే జరిమానా మార్పు కోసం

## - మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 24**

మునగాల:జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈరోజు మునగాల మండలపరిధి జాతీయ రహదారిపై వాహనాల తనిఖీల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది మునగాల ఎస్సై తెలిపారు. ఈతనిఖీలలో భాగంగా మద్యం మత్తు డ్రైవింగ్, పిల్లల డ్రైవింగ్, త్రిబుల్ రైడింగ్, డాక్యుమెంట్స్, అధిక వేగము, సామర్థ్యానికి మించిన రవాణా అంశాలపై తనిఖీలు నిర్వహించడం జరిగిందని. తనిఖీలలో భాగంగా నిబంధనలోంచి వాహనాలు నడుపుతున్న వాహనాలపై జరిమానా విధించడం సరైన అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. వాహనదారులు ప్రయాణ సమయంలో పాటిస్తూ ప్రమాదాలకు దూరంగా ఉంటూ పెంచాలని కోరారు. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం వల్లనే ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు.




# అభయాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: మార్చి 24**

మునగాల:కోదాడ పట్టణంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో మంగళవారం ను పురస్కరించుకుని భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమన్ని ఆలయ కమిటీ సభ్యులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దాతలు రేపాల వెంకట బ్రహ్మాజీ, సరితల కూతురు, అల్లుడు నిహారిక, నవీన్ ల కుమారుడు యోదాన్ష్ రామ్ పుట్టినరోజు అదేవిధంగా పోనుగోటి దానమూర్తి పుట్టినరోజు సందర్భంగా సతీమణి ధనమ్మ వారి మనుమలు గోవర్ధన్ సాయి, మణికంఠ సుబ్రహ్మణ్యం లా సహకారంతో దాతలు ఆలయ కమిటీ సభ్యులు కలిసి అన్నదానాన్ని ప్రారంభించారు. ఆంజనేయ స్వామి కరుణా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకురి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, జాయింట్ సెక్రటరీ బ్యాటరీ చారి,అన్నదాన నిర్వాహకులు దేవరశెట్టి హనుమంతరావు, ఓరుగంటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



# మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలోమెగా ఉచిత వైద్య శిబిరం

**నీలగిరి వార్త గరిడేపల్లి....**

మండల పరిధిలోని కీతవారిగూడెం లో మంగళవారం రోజున మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ మరియు హైదరాబాద్‌కు చెందిన యశోద హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరం లో సుమారు మూడు వందల మందికి పైగా ప్రజలు ఉచిత వైద్య సేవలు పొందారు. ప్రత్యేకంగా అధిక ఖర్చుతో నిర్వహించాల్సిన 2డి ఎకో, ఈసిజి లాంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం విశేషం.

మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి మరియు కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు మాట్లాడుతూ "మానవసేవే మాధవసేవ" అనే ధ్యేయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కార్యవర్గ సభ్యులు, యశోదా వైద్య బృందం మరియు వారి స్టాఫ్ కు, ఆలయ అధికారులకు, సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దేవాలయం అధ్యక్షులు రాయప్రోలు శ్రీరామయ్యశర్మ, ఉపాధ్యక్షులు బాల్దారి అంజయ్య ,ప్రధాన కార్యదర్శి గుండుసైదయ్య, కార్యదర్శి రుద్ర వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి కొంగరి శ్రీనివాస్, ముఖ్యసలహాదారులు తొడుపునూరి కృష్ణమూర్తి, సభ్యులు రేఖ సోమయ్య, కీత శ్రీనివాస్, మేళ్లచెరువు రామమూర్తి,ఓరుగంటి వెంకటరమణ,



చింతకాయల శ్రీనివాస్,రావుల రామయ్య ,మాతృదేవోభవ చారిటబుల్ సొసైటీ కోదాడ అధ్యక్షురాలు పబ్బా గీతాదేవి, కార్యదర్శి ఓరుగంటి రమాదేవి, కోశాధికారి ఇమ్మడి సతీష్ బాబు, జాయింట్ సెక్రటరీ తొడుపునూరి మంజుల, ఆంజనేయులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వంకాయల స్వాతి, వెంపటి ప్రసాద్, గరినె శ్రీనివాసరావు (బుజ్జయ్య), చారుగుంట్ల ప్రవీణ, జగిని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడతాం

- దామన్న కల నేడు సాకారం
- సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి స్థల కేటాయింపు పట్ల హర్షం
- సంవత్సరంలోపు భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తాం
- గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా కాంగ్రెస్ భవనానికి స్థల కేటాయింపుకై ఎన్ని మార్లు విన్నవించిన పట్టించుకోలేదు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయ భవన నిర్మాణం మాజీ మంత్రివర్యులు దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి దామోదర్ రెడ్డి కల అని అది నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూపంలో సాకరమైదని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి , రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోతు భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, పూర్వ డీసీసీ అధ్యక్షుడు, తెలంగాణ వ్యవసాయ,రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రములోని ఏడు జిల్లాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల భవన నిర్మాణానికి స్థల కేటాయింపులు చేయగా అందులో భాగంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కూడ కూడ రోడ్డులో కేటాయించిన ఎకరం స్థలాన్ని భవన నిర్మాణం కోసం పరిశీలించి మాట్లాడారు. కుడ కుడ రోడ్డులోని 126 సర్వే నెంబర్ లో జిల్లా కాంగ్రెస్ భవన నిర్మాణానికి ఎకరం స్థలాన్ని కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం దామన్న అనుకున్నదని ఆయన ప్రారంభించిన ప్రక్రియ నేడు అమలు చేయడం ఆనందంగా ఉందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణం కోసం స్థలాన్ని కేటాయించాలని





ఎన్నిమార్లు విన్నవించిన వారి పార్టీకి మాత్రమే భవనాలకు స్థలాలు కేటాయించు కున్నారు తప్ప తమ విన్నపాన్ని పట్టించుకోలేదన్నారు. జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లేకపోవడంతో కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించాలంటే నాయకుల నివాసాల్లో నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. నేడు అలాంటి పరిస్థితి లేకుండా జిల్లా కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ, ఐ ఎన్ టి సి, సేవాదళ్ లకు ప్రత్యేక కార్యాలయాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు . సంవత్సరం పూర్తయ్యేలోగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ఆర్డిఆర్ భవనంగా నామకరణం చేసుకుందామన్నారు. ఈ విషయమై పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తో కలసి విన్నవించడంతో పాటు త్వరలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహింపజేసి దామోదర్ రెడ్డి భవనంగా నామకరణం చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఎకరం స్థలంలో కాంగ్రెస్ పార్టీ భవన నిర్మాణానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఇతర మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

# బాలల రక్షణే ధ్యేయం





**నాంపల్లి నీలగిరి వార్త మార్చి 24,**

మండలంలోని దామెర, నేవిళ్ళగూడం బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటుబాలల హక్కుల రక్షణ, వారి భద్రత మరియు సంక్షేమాన్ని కాపాడడమే లక్ష్యంగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో 'గ్రామస్థాయి బాలల పరిరక్షణ కమిటీ' (విఎల్ సిపిసి) ని అధికారికంగా ఏర్పాటు చేశారు. స్థానిక సర్పంచ్ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు. కమిటీ ప్రధాన ఉద్దేశాలు ఈ సందర్భంగా సర్పంచ్ లు మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి బిడ్డకు విద్యా హక్కు కల్పించడం మరియు వారిని అన్ని రకాల వేధింపుల నుండి రక్షించడం ఈ కమిటీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా బాల్య వివాహాల నిర్మూలన గ్రామంలో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే అడ్డుకుని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వడం. బడి బయట పిల్లల గుర్తింపు పాఠశాలకు వెళ్ళకుండా పనులకు వెళ్తున్న పిల్లలను గుర్తించి, వారిని తిరిగి పాఠశాలల్లో చేర్పించడం. హింస మరియు వేధింపుల నిరోధం పిల్లలపై జరిగే శారీరక, మానసిక మరియు లైంగిక వేధింపులను అరికట్టడం. సమన్వయంతో పని చేయాలి పంచాయతీ కార్యదర్శిలు మాట్లాడుతూ, ఈ కమిటీ ప్రతి నెలా సమావేశమై గ్రామంలోని పిల్లల పరిస్థితులపై చర్చించాల్సి ఉంటుందని తెలిపారు. అనాథ పిల్లలు, వికలాంగులు మరియు అత్యంత పేదరికంలో ఉన్న పిల్లల వివరాలను సేకరించి వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితిలో చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098 కు సమాచారం అందించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు జిల్లా శోభా సహదేవ్ ఏరెడ్ల నారాయణ రెడ్డి డిసిపియు, రాము సూపర్ వైజర్ విజయ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు ఏ శ్రీనివాసరెడ్డి కే అశోక్. అంగన్వాడీ టీచర్లు పొలగొని భాగ్యమ్మ తల్లోజు యాదమ్మ ఏరెడ్ల విజయ, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజశేఖరం వార్డు సభ్యులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి మాల్ మండలంలో అక్రమంగా వినియోగిస్తున్న 40 సిలిండర్లు స్వాధీనం

**చింతపల్లి దేవరకొండ నీలగిరి వార్త**

చింతపల్లి మండలము, మాల్ గ్రామములోని, చికెన్ సెంటర్లు, హోటల్స్ లలో డోమెస్టిక్ సిలిండర్స్ అక్రమముగా వినియోగిస్తున్నవారి పై సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్‌మెన్స్ టీం దాడులు నిర్వహించి వారి నుండి 40 సిలిండర్లు హెచ్ పి గ్యాస్ గోదాములో భద్రత నిమిత్తము అప్పగించనైనది ఇట్టి తనిఖీలో ఈ దాడులలో పాల్గొన్న సివిల్ సప్లయ్స్ అధికారులు, బోడిగే అంజయ్య ఓ ఎస్ డి, ఈ టి సి టీం1, ఎండి .కమాల్ పాషా ఈ టి సి టీం 1, డిప్యూటీ తాసిల్దార్స్ సివిల్ సప్లయ్స్ ఎస్ డి , ముబీన్, డి టి సి ఎస్ ఏ , దీపక్, ఏ. సైదులు, కుమార్ రెడ్డి, ఆర్ .సైదులు డిటిసిఎస్ , టాస్ఫోర్స్ సిబ్బంది సైదులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# కట్ట కొమ్ము తండా గ్రామపంచాయతీ లో గ్రామసభ

**దేవరకొండ నీలగిరి వార్త**

గ్రామ సంపూర్ణ అభివృద్ధి తో పాటు భవిష్యత్తు కార్యచరణ ప్రజల విజ్ఞప్తులను గ్రామ సభలో కులం కుశంగా చర్చించి ప్రణాళికలను రూపొందిస్తామని కట్ట కొమ్ముతాండా సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండు నాయక్ అన్నారు. మంగళవారం గ్రామ సభ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పారిశుధ్యం మంచినీటి సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించే దిశగా గ్రామ కార్యదర్శి పారిశుద్ధ్య కార్మికులతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులు గ్రామ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.



# దేశభక్తి చాటిన ఏవివి వాకర్లు

## - దురంధర్ - 2 చిత్రాన్ని వీక్షించిన ఏవివి వాకర్లు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

ఆరోగ్యాన్ని పెంపొందించుకోవడం కోసం నిత్యం నడక, వ్యాయామం చేయడం మాత్రమే కాదు వైద్య శిబిరాలు, గో పూజలు, హోమాలు, దేవ దేవుల కళ్యాణాలు, సాంప్రదాయ వేడుకలు నిర్వహిస్తూ సమాజంలో అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలుస్తోంది ఏవివి వాకర్స్ అసోసియేషన్. ప్రస్తుతం మరో అడుగు ముందుకేసి గత 5 రోజుల క్రితం ప్రపంచ వ్యాప్తంగా విడుదలై బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తున్న దురంధర్ - 2 చిత్రాన్ని 60 మంది వాకర్లు సమిష్టిగా వీక్షించి తమ దేశభక్తిని మూకుమ్మడిగా మరోమారు చాటుకున్నారు ఏవేవి వాకర్లు. వరంగల్ నగరంలోని జెమిని థియేటర్ లో మంగళవారం సాయంత్రం ఫస్ట్ షో దురంధర్ -2 తెలుగు వర్షన్ వీక్షించిన ఏవివి వాకర్లు సినిమా మధ్యలో భారత్ మాతాకీ జై !, జై హింద్!! అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. దురంధర్ 1, లిదురంధర్ 2 సినిమాలను ప్రతీ భారతీయుడు తప్పక చూడాలని, మన కుటుంబ సభ్యులకు, పిల్లలకు చూపించాలనీ కోరారు. దేశం కోసం, ధర్మం కోసం సమిష్టిగా ముందుకు సాగాలని ప్రతిజ్ఞ చేశారు. భావితరాలకు మన భారతదేశ గొప్పతనాన్ని తెలియచేయాలని ఏవివి వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏవివి వాకర్ ప్రతినిధులు ఎం.హరిప్రసాద్,




ఆర్.మనోహర్, సుధాకర్, పి.విశ్వప్రసాద్, ధనుంజయ, వేణు, దివ్వెల పూర్ణ, బి.గోపి, జంపన్న, డి.శ్యామ్, లక్ష్మణ్, కె.రవి, నాగేశ్వర్ రావు, సంపత్, కరుణాకర్, రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్రీకాంత్, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సహకారంతో ఎస్బిఐ బ్యాంక్

## సి ఎస్ ఆర్ ఫౌండ్ సౌజన్యంతో

**- 60 వేల మంది ప్రభుత్వ పాఠశాలల బాలికలకు వినియోగ సానిటరీ పాడ్స్ పంపిణీ.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం రోటరీక్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్ బి ఐ బ్యాంకు జూ= ఫండ్స్ సౌజన్యముతో రోటరీ క్లబ్ సహకారంతో ప్రభుత్వ పాఠశాల బాలికలకు 7.8.9.10 బాలికలకు పునర్ వినియోగ సానిటరీ పాడ్స్ 60 వేల మంది బాలికలను 1200 స్కూల్స్ ఎంచుకొని ఐదు జిల్లాల వారీగా వరంగల్ ఖమ్మం కరీంనగర్ నిజాంబాద్ హైదరాబాద్ లో ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలికలకు సానిటరీ ప్యాడ్స్ విభజించి దాదాపుగా మూడున్నర కోట్లతో నిర్వహించడం ఈనెల 31 తోముగుస్తుందని తెలిపారు చింతల్ ఉర్దూ మీడియం ప్రభుత్వ పాఠశాలలో 52 మందికి కిల వరంగల్ మధ్య కోటలో ప్రభుత్వ పాఠశాలలో 62 బాలికలకు మరియు ప్రభుత్వ పాఠశాల కరీమాబాదులో 223 మందికి అందజేసినారు రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ డిస్టిక్ 3150 అధ్యక్షులు మదురి గణేష్ మాట్లాడుతూ బాలికలకు రుతుక్రమం జీవన విధానంలో భాగమని ప్యాడ్స్ ప్లాస్టిక్ తో కూడుకున్నవని ,కానీ ఇవి ప్లాస్టిక్ రహితంగా క్లాత్ తో తయారు చేసినవి కగా 10 నుండి 15 నెలల వరకు వాడుకోవచ్చని పరిశుభ్రత పాటిస్తూ భవిష్యత్తులో ఆరోగ్యం సమాజాన్ని నిర్మించాలని మా రోటరీ క్లబ్ 1905 లో నలుగురితో స్థాపించబడి ఇప్పుడు 200 దేశాలలో విస్తరించి 40 వేల క్లబ్బులు 12 లక్షల మంది సభ్యులతో సొంత నిధులు



వెచ్చించి పోలియో నిర్మూలనకు నడుం బిగించి 18వేల కోట్ల ఖర్చు చేసిందన్నారు పేద పిల్లలకు పెద్దలకు వృద్ధులకు అనాథలకి మా రోటరీ క్లబ్ ఎల్లప్పుడు సంపూర్ణ సహకారంతో ముందంజలో ఉంటుందని అన్నారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ పొన్న హరినాథ్ , బండారి కుమార్ స్వామి ,బేతి అశోక్ బాబు, నాయిని అనిల్ ,కిరణ్, రవికంటి అశోక్ కార్పొరేటర్ దామోదర్ యాదవ్ బీజేపీ నాయకులు ఆడెపు వెంకటేష్ ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వీ. ఇందిరా కె.వెంకటయ్య ఆర్. మాధవి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

**- యువత కు చదువుతో పాటు క్రీడలు చాలా అవసరం...**

**- కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి...**

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం...**

ఖమ్మం జిల్లా నెలకొండపల్లి మండలం లో గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు క్రీడాకారులు ఎదగాలని ఖమ్మం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు తుంబూరు దయాకర్ రెడ్డి సూచించారు. ఖమ్మం, భద్రాధి కొత్తగూడెం, సూర్యాపేట, నల్లగొంద జిల్లాల స్థాయి లో జరిగే పోటీలకు పెద్ద మెత్తంలో జట్టులు పాల్గొన్నారు. నేలకొండపల్లి యూత్ క్లబ్ అధ్వర్యంలో నిర్వహించిన నాలుగు జిల్లాల స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామీణ స్థాయిలో పోటీలు నిర్వహించటం వలన వారిలో ఉన్న ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. యువత. విద్యార్థులకు చదవు తో పాటు క్రీడలు మని పేర్కొన్నాడు. నేలకొండపల్లి టో మిని స్టేడియం ఏర్పాటు కు తన వంతుగా అవసరమైన సహాయం చేస్తానని పేర్కొన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టి కి తీసుకెళ్లి ఏర్పాటు కు కృషి చేస్తానని అన్నారు. గ్రామీణ స్థాయి లో నాలుగు జిల్లాల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. నిర్వహాకులు వార్డు సభ్యుడు



కొడిరెక్క వినోద్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ నాయకులు కోడాలి గోవిందరావు, తొమ్మిదవ వార్డ్ మెంబర్ సామల కోటేశ్వరరావు, జెర్రి పోతుల అంజీని బచ్చలకూరి నాగరాజు, వెంకన్న, పసుపులేటి ఉపేందర్, బొందయ్య, మైశా శంకర్, రాయపూడి, -రోహిత్, జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి శేఖర్, ధీరావత్ రాధాకృష్ణ మూర్తి, కడియాల నరేష్, నల్లాని మల్లిఖార్జున్రావు.. వివిధ పంచాయతీ సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా “బాలల భద్రత - సైబర్ నేరాలపై అవగాహన సదస్సు” కార్యక్రమం






**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

వరంగల్ జిల్లా పర్వతగిరి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ాజా గిరి కుమార్ కల్నోట ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎస్.కే. యాసిన్ వారి సిబ్బంది బి. భరత్, బి. శివకుమార్, ఎం.డి. జహురుద్దీన్ తో పాటు అనూష, ఫౌజియా అఫ్రీన్ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద (xూూ) హాజరై, విద్యార్థులకు బాలల భద్రత, సైబర్ నేరాల పెరుగుతున్న ప్రభావం వాటి నివారణపై వివరంగా అవగాహన కల్పించారు. సోషల్ మీడియాలో జాగ్రత్తగా ఉండటం, వ్యక్తిగత సమాచారం రక్షించుకోవడం ఎంత ముఖ్యమో ఆమె వివరించారు. ఇన్స్పెక్టర్ శ్రీ ఎస్.కే. యాసిన్ ఎం.డి. జహురుద్దీన్ విద్యార్థులకు బాలలపై జరిగే సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రతపై వివరణ ఇచ్చారు. ముఖ్యంగా:అపరిచితుల ఫ్రెండ్ రిక్వెస్టులను అంగీకరించవద్దు ాూలు, పాస్‌వర్డు ఎవరితోనూ పంచుకోకూడదు అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారం జాగ్రత్తగా షేర్ చేయాలి. ఆన్‌లైన్ గేమింగ్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి ఆన్‌లైన్‌లో ఎవరైనా వేధిస్తే వెంటనే పెద్దలకు లేదా పోలీసులకు తెలియ జేయాలిఅదేవిధంగా, సైబర్ నేరాలపై ఫిర్యాదు చేయడానికి 1930 హెల్ప్‌లైన్ నంబర్ మరియు వెబ్‌సైట్ గురించి తెలియజేశారు. ఈ అవగాహన సదస్సు ద్వారా విద్యార్థుల్లో సైబర్ భద్రతపై జాగ్రత్తలు పెంపొందించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.

# గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు.. ఎన్నికల సమయంలో ఇచ్చిన గిరిజనుల హామీలను విస్మరించారు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం.**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గిరిజనుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించటం సరికాదని బీజేపీ మండలాధ్యక్షుడు పొగర్తి సుధాకర్ అన్నారు. మండలం లోని శంకరి తండాలో మంగళవారం గిరిజన మోర్చా మండల కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... గిరిజన తంగాలలో సమస్యలు తాండవిస్తున్న పాలకులు పట్టించుకోవటం లేదని ఆరోపించారు. నేటికి గ్సులలో జీవనం సాగిస్తున్నారని అన్నారు. అర్హత కలిగిడ ప్రతి గెలకునురు కు అంటినీ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని ఆరోపించాడు.వెంటనే తండాలకు ప్రత్యేక నిధులు ద్వారా అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనుల న్యాయమైన పోరాటాలకు బీజెపీ అండగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు మూడు రమేష్, బానోత్ శ్రీను. తేజావత్ హనుమంత్ సిద్ధార్థ, బానోత్ తేజావత్ గోపిచంద్, బీజెపీ మండల ఉపాధ్యాక్షుడు కొండా హర్షవర్ధన్ పుట్టా సత్యనారాయణ. కందరబోయిన గోపి తదితరులు పాల్గొన్నారు.



# యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు

**నీలగిరి వార్త నేలకొండపల్లి మండలం**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి లో డ్రగ్స్ వాడకం పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఖమ్మం అడిషనల్ డిసిపి ప్రసాదరావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు అలవాటైతే జీవితం పాడవుతుందన్నారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన సూచించారు.ఎక్కువగా యువత డ్రగ్స్ కు బానిసలుగా మారుతున్నారని ఆయన తెలిపారు.ప్రభుత్వం డ్రగ్స్ నిరోదానికి కృషి చేస్తుందని ఆయన చెప్పారు.బాల్య వివాహాలను ప్రోత్సాహించవద్దని,పిల్లల భవిష్యత్తు తల్లి, తండ్రులపైనే ఆధారపడి ఉంటుందని ఆయన తెలిపారు.ప్రతి ఒక్కరూ విద్యా వంతులైనప్పుడే సమాజం సన్మార్గనంలో నడుస్తుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమం లో ఏసీపీ తిరుపతి రెడ్డి,సీఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై సంతోష్, మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం వెంకటలక్ష్మి, ఎంఈఓ చలపతిరావు, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







# వరంగల్ శ్రీ కాశీ విశ్వేశ్వర ఆలయం లో వసంత నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా

**- బుధవారం అమ్మవారికి లక్ష గులాబీలతో అర్చన**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

శ్రీ కాశి విశ్వేశ్వర ఆలయం ఆకారపు వారి గుడి స్టేషన్ రోడ్డు వరంగల్ వసంత నవరాత్రి ఉత్సవాలు లో భాగంగా మంగళవారం అమ్మవారికి లక్ష గులాబీలతో అర్చించుకోవడం జరిగింది. ఆలయ ప్రధాన అర్చకుడు లంకా శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఈ ఉత్సవం అత్యంత వైభవోపేతంగా కనుల పండుగ జరిగింది. మహిళా భక్తులు లలితా పారాయణం చేశారు. అనంతరం అమ్మవారికి మంగళ నీరాజనాలు భక్తులకి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆకారపు హరీష్ స్వాతి దంపతులు శార్వాణి నాగలక్ష్మి సుజాత పద్మజ సుధామని విజయం మల్లికార్జున్ సాగర్ సంతోష్ వేణుమాధవ్ మొదలగువారు పాల్గొన్నారు. ఆలయ వ.శీ పి కిషన్ రావు భక్తులకు అన్ని సౌకర్యాలు అందజేశారు.



Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచండి

- హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్.
- క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్ల తీరు పరిశీలన.

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త**

క్షేత్రస్థాయిలో పన్ను వసూళ్లలో వేగం పెంచాలని హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు.మంగళవారం నగర పరిధిలోని 54 వ డివిజన్ పరిధి కే యు సి రోడ్ సమీపం లో కలెక్టర్/ కమిషనర్ ఆకస్మికంగా సందర్శించి పన్ను వసూళ్ల తీరును పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయుటకు అధికారులకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యక్షం గా పన్నుల వసూళ్ల విధానాన్ని పరిశీలించి సూచనలు చేస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగింపుకు దశ కు చేరుకుంటున్న ప్రస్తుత తరుణంలో పన్నుల లక్ష్యాన్ని చేరుకోవాల్సిన అవసరం ఉందని ఇందుకోసం నగరం లోని ప్రతి గృహానికి వెళ్లి ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లను చేపట్టాలని అన్నారు. అనంతరం గృహ వినియోగదారుడు చెల్లించిన పన్ను సంబంధ రసీదును కలెక్టర్ చెల్లింపుదారునికి అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆర్ ఐ నరేష్ వార్డు ఆఫీసర్ జెస్సీ ప్రియదర్శిని బిల్ కలెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# 28వ డివిజన్ ఎన్టీఆర్ కాలనీ బృందావన్ కాలనీ సాయినాథ్ కాలనీ సంతోషమాత కాలనీలను

- బఫర్ జోన్ గా నిర్ధారించాలి.
- స్థానిక కార్పొరేటర్ గందే కల్పన నవీన్ కు వినతిపత్రం అందించిన కాలనీవాసులు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

మంగళవారం 28 వ డివిజన్ లోని ఎన్టీఆర్ కాలనీ బృందావన కాలనీ సాయినాథ కాలనీ సంతోష్ మాత కాలనీ సంతోష్ మాత కాలనీ టు లోని ప్రజలు వాళ్ళ సమస్యలను బఫర్ జోన్లను నిర్ధారించాలని బొందీ వాగు సమస్యను పరిష్కరించాలని కోరుతూ 28 డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతనూరి రవీందర్, మల్లేల సిద్ధిరాములు, బిట్ల సమ్మయ్య, కొత్తపెల్లి రాజేష్, శంకర్ సింగ్,నరసింహారెడ్డి, సంజీవ్ కుమార్, శ్రీధర్, పాండు సురేష్,తాళ్లపెల్లి రమేష్, శ్రీధర్ రావు, రాఘవరెడ్డి, కాలనీవాసులు పాల్గొన్నారు.



# పట్టణ ప్రగతి పనులు వేగవంతం చేయాలి

- మేయర్ గుండు సుధారాణి

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

"99 రోజుల ప్రజాపాలన పట్టణ ప్రగతి ప్రణాళిక"లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై నగర మేయర్ గుండు సుధారాణి మంగళవారం తన ఛాంబర్లో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో బల్దియాలోని అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, నిర్దేశిత లక్ష్యాలను ముఖ్యంగా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ శుభ్రత, చెత్త తొలగింపు పనులను సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు.పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరాను నిరంతరం అందుబాటులో ఉంచాలని, నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.అభివృద్ధి పనులు పారిశుద్ధ్య కార్యక్రమాలపై ప్రతిరోజూ వివరాలను సేకరించి సమీక్షించేందుకు రోజువారీ నివేదికలను సమర్పించాలని అధికారులను ఆదేశించారు.పట్టణ ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మేయర్ గుండు సుధారాణి తెలిపారు.



# అశ్వాపురంలో సంత ప్రభావం అత్యవసర సేవలకు అడ్డంకులు

**నీలగిరి వార్త మార్చి 24, పినపాక ప్రతినిధి.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో ప్రతి సోమవారం నిర్వహించే వారాంతపు సంత ప్రజలకు అవసరమైన వస్తువులు అందుబాటులోకి తీసుకువస్తున్నప్పటికీ, అదే సమయంలో తీవ్ర రద్దీ కారణంగా ఆమెర్ధ,అశ్వాపురం ప్రధాన రహదారి పూర్తిగా దిగ్బంధితమవుతోంది. ముఖ్యంగా సంత రోజు వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో సాధారణ ప్రజలే కాకుండా అత్యవసర సేవలకు కూడా తీవ్ర ఆటంకాలు కలుగుతున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రులకు తరలించాల్సిన 108 అంబులెన్స్ సర్వీసులు సైతం ట్రాఫిక్లో ఇరుక్కుపోతున్నాయి. రోడ్డు మొత్తం వ్యాపారులు ఆక్రమించుకోవడం, కొనుగోలుదారుల భారీ గుంపులు చేరడం వల్ల అంబులెన్స్లు వెళ్లే పరిస్థితి లేకుండా పోతుంది. దీంతో అత్యవసర సేవలు ఆలస్యమవుతూ ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే పరిస్థితి చిన్న వ్యాపారులకు కూడా ఇబ్బందులను కలిగిస్తోంది.


# మా సర్వే నెంబర్ లో కర్రి వెంకటేష్ పేరు తొలగించండి

- మాకు తెలియకుండా మా నెంబర్ లో పట్టాలు చేసుకున్నాడు.
- తహసీల్దార్ కార్యాలయంలో అబ్బుగూడెం ఉపసర్పంచ్ పై ఫిర్యాదు

**అన్నపురెడ్డిపల్లి, మార్చి 24,**

**నిలగిరి వార్త న్యూస్:-**

తమ భూమి సర్వే నెంబర్ లో తమకు తెలియకుండా అన్యాయంగా అబ్బుగూడెం ఉపసర్పంచ్ అయిన కర్రీ వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పట్టాదారు పాస్ బుక్కులను చేయించుకున్నాడని మంగళవారం ఆ భూమి పట్టాదారులైనటువంటి అబ్బుగూడెం గ్రామానికి చెందిన చిలుకూరి హైమావతి తాసిల్దార్ వారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు,ఇప్పటికే ఆయన ప్రభుత్వ భూమిని ఓవైపు ప్రభుత్వాన్ని అలానే అధికారులను మోసం చేసి పట్టాదారు పాసుబుక్కులుగా చేయించుకున్నాడని ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో మంగళవారం ఈ ఫిర్యాదు



దారుల ఫిర్యాదుతో అది మరింత మండలంలో చర్చ నియాంశమైంది. ప్రజలకు మేలు చేస్తాడన్న నమ్మకంతో ప్రజా ప్రతినిధిగా ఎన్నుకుంటే ఇలాంటి పనులా చేసేది అంటూ అతనిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అయినప్పటికీ తాసిల్దార్



కార్యాలయ సిబ్బంది మాత్రం నిమ్మకు నీరెత్తనట్లుగా వ్యవహరిస్తుండటంతో అధికారుల ప్రమేయం దీనిలో ఉందనే వాదనకు మరింత బలం చేకూరుతుంది. ఏది యామైనా ప్రభుత్వ ఆస్తులను, భూములను రక్షించాలని ఫిర్యాదులు సైతం ఇచ్చి కార్యాలయాలకు ప్రదక్షిణలు చేసినా కూడా అధికారుల స్పందించకపోవడంతో తమకిక ఉన్నతాధికారులే దిక్కు అని గ్రామస్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు ముక్తకంఠంతో కోరుతున్నారు.


# సమాజంలో సమానత్వాన్ని చాటుదాం

- వెనుకబడిన వర్గాల అభ్యున్నతే లక్ష్యం
- రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయం ఆదార్ పార్టీయే
- త్వరలో జరిగే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో సత్తా చాటుతాం
- ఖమ్మంలో సమావేశంలో ఆదార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ఈడా

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి**

**మార్చి 24:**

సమాజంలో సమానత్వాన్ని చాటాలని అందుకోసం అసమానతలు లేని సమాజం నిర్మించేందుకు ప్రతి ఒక్కరు భాగ స్వాములు కావాలని ఆధార్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది డా. ఈడా శేషగిరిరావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని ప్రధాన పార్టీలకు సరైన ప్రత్యామ్నాయం ఆదార్ పార్టీయేనని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం ఖమ్మంలో జిల్లా అధ్యక్షులు కుక్కల నాగేశ్వరరావు గౌడ్ అధ్యక్షతన జరిగిన ఆదార్ పార్టీ రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పాలకులు ఎస్సీ, ఎస్టీ,బీసీ లును కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా వాడుకున్నా రని, ఏలాంటి రాజ్యాంగబద్ధమైన పదవులు ఇవ్వలేదని, తమకు అన్యాయం జరిగిందని, కేవలం తమ స్వప్రయోజనాల కోసం తమ పదవుల కోసమే తమను వాడుకొని విస్మరించారని, అణగారిన వర్గాల హక్కుల సాధనకు ఆదార్ పార్టీని స్థాపించటం జరిగిందన్నారు.పార్టీలన్నీ కుటుంబ పాలనకే ప్రాధాన్యమిస్తున్న తరుణంలో వాటిని నిరోధించాలన్నదే మా ప్రధాన ఉద్దేశమన్నారు.2028 లో జరిగే ఎన్నికల్లో మేమెంత, మాకెంత అనే నినాదంతో ముందుకెళ్తున్నామన్నారు. గతంలో జరిగిన అన్ని ఎన్నికల్లో సత్తా చాటామని,మా పార్టీలో ఒక వ్యక్తి ఒక పోస్టుకు రెండుసార్లు మాత్రమే అర్హుడు అవుతాడని, త్వరలో జరగబోయే ఖమ్మం కార్పొరేషన్ ఎన్నికల్లో ఆదార్ పార్టీ పోటీ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ



కార్యక్రమంలో అంబుజ బుడ్డయ్య గారు, ఆల వెంకటేశ్వర్లు గారు, బూర సైదారావు గారు, నక్క అజయ్ కుమార్ పద్మశాలి, మంద హరినాథ్ బాబు గారు, కే నాగమణి, బిచ్చల బిక్షం గారు, ఉమా రాణి గారు, తల్లాడ వెంకన్న గారు, జెట్టి శ్రీనివాస్ గారు, ప్రేమ్ దయాల్ గారు, కంటి కేశవ గారు, ఊకే ముత్తయ్య గారు, సంజయ్, శ్రీకాంత్, గుగ్గిళ్ళ దివ్య మూర్తి గారు, సింధు, యుగేందర్ గారు, వెంకటేష్ ముదిరాజ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణాల అంచున నిలిచిన తల్లి , శిశువు యశోద మలక్పేట్ వైద్యుల సమయోచిత చికిత్సతో ఇరువురి ప్రాణాలూ సురక్షితం

**ఖమ్మం, బ్యూరో నీలగిరి వార్త మార్చి 24:**

ప్రాణాలకు ముప్పుగా మారే అత్యంత క్లిష్ట గర్భధారణను విజయవంతంగా నిర్వహించి, ముందుగానే జన్మించిన శిశువును సైతం సురక్షితంగా కాపాడిన ఘటన వైద్య రంగంలో విశేషంగా నిలిచింది. అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న గర్భిణి, అలాగే పుట్టిన వెంటనే శ్వాసకోశ సమస్యలు ఎదుర్కొన్న ప్రీటర్మ్ శిశువును యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ,మలక్పేట్ వైద్యులు తమ నైపుణ్యం, అత్యాధునిక సాంకేతికతతో కాపాడారు. 32 ఏళ్ల గర్భిణికి బైకోర్నుయేట్ యూటరస్, షార్ట్ సర్విక్స్, మధుమేహం, థైరాయిడ్, రక్తహీనత వంటి అనేక క్లిష్ట సమస్యలు ఉండటంతో పాటు గతంలో గర్భధారణలో ఇబ్బందులు ఎదురైన చరిత్ర ఉండటంతో ఈ కేసు వైద్యులకు సవాలుగా మారింది. గర్భస్రావం లేదా ముందస్తు ప్రసవం జరిగే ప్రమాదం ఉన్న నేపథ్యంలో, డా. జ్యోత్స్న ఆధ్వర్యంలోని వైద్య బృందం సమయానికి స్పందించి అత్యాధునిక లాపరోస్కోపిక్ అబ్డామినల్ సర్క్లాజ్ శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించింది. అలాగే బ్లాడర్ డిసెక్షన్, సిస్టోస్కోపీ, యూరెటరోస్కోపీ వంటి ప్రక్రియలను కూడా సమర్థవంతంగా పూర్తి చేశారు. రోగిలో ఉన్న రక్తహీనతను తగ్గించేందుకు రక్తం ఎక్కించడంతో పాటు, నిరంతర ఫీటల్ మానిటరింగ్ ద్వారా గర్భస్థ శిశువు ఆరోగ్యాన్ని కాపాడారు. తరువాత 34 వారాల్లో గర్భిణికి ఫీటల్ డిస్ట్రెస్ ఏర్పడటంతో అత్యవసర సిజేరియన్ ద్వారా శిశువును ప్రసవించారు. 2.13 కిలోల బరువుతో జన్మించిన శిశువుకు పుట్టిన వెంటనే శ్వాస సమస్యలు తలెత్తడంతో ఎన్ ఐ సి యు లో చేర్పించి ప్రత్యేక చికిత్స అందించారు. డా. సత్యప్రియ సాహూ పర్యవేక్షణలో శిశువుకు సిపి ఏపీ ద్వారా శ్వాస సహాయం, జాండీస్కు ఫోటోథెరపీ, హైపోకాల్సీమియాకు మందులు అందించడంతో శిశువు ఆరోగ్యం క్రమంగా మెరుగుపడింది. కేవలం 38 గంటల్లోనే శ్వాస సమస్య తగ్గిపోవడం, క్రమంగా తల్లిపాలను స్వీకరించడం ప్రారంభించడం, ఎటువంటి ఇన్ఫెక్షన్ లక్షణాలు కనిపించకపోవడం వైద్యులను ఆనందానికి గురి చేసింది. చికిత్స అనంతరం తల్లి, శిశువు ఇద్దరినీ స్థిర ఆరోగ్య పరిస్థితిలో డిశ్చార్జ్ చేశారు. ఈ సందర్భంగా డా. జ్యోత్స్న మాట్లాడుతూ, "ఇలాంటి క్లిష్ట గర్భధారణలను సమయానికి గుర్తించి సరైన శస్త్రచికిత్స చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు" అన్నారు. డా. సత్యప్రియ సాహూ మాట్లాడుతూ, "ప్రీటర్మ్ శిశువులకు తక్షణమే సరైన చికిత్స అందిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చు" అని తెలిపారు. యశోదా ఆసుపత్రి యాజమాన్యం తెలిపిన ప్రకారం, అత్యాధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య బృందం, సమన్వయంతో కూడిన చికిత్స విధానాల వల్ల ఇలాంటి క్లిష్ట కేసులను కూడా విజయవంతంగా నిర్వహిస్తున్నామని మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ చిదుర తెలిపారు.



# కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతే రాజు భరోసా నిధుల విడుదల పట్ల హర్షం

కాంగ్రెస్ గిరిజన ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలేరు ప్రెసిడెంట్ కొర్ర రమేష్ నాయక్

**ఖమ్మం బ్యూరో నీలగిరి వార్త మార్చి 24**



రైతు భరోసా నిధులను సకాలంలో విడుదల చేసి రైతులకు అండగా నిలవడం పట్ల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు పాలేరు నియోజకవర్గం గిరిజన ప్రెసిడెంట్ నాయకులు కొర్ర రమేష్ నాయక్ సోమవారం హర్షం వ్యక్తం చేశారు. ఇది రైతు ప్రభుత్వమని కొనియాడారు. వానాకాలం రైతు భరోసా రైతుల ఖాతా ల్లో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు జమ చేసి రికార్డు సృష్టించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఎండా కాలం రైతులకు పంటల పెట్టుబడి సాయంగా ఇప్పటి వరకు ఎన్నడూ లేని విధంగా భారీగా నిధులు విడుదల చేయడం అభినందనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా త ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయ డంలో ప్రభుత్వం ముందుందన్నారు. సకాలంలో రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి రైతుల పక్షాన ధన్యవాదాలు తెలిపారు,

# మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

**చిట్యాల మార్చి 24 నీలగిరి వార్త**

చిట్యాల మండలంలోని ఇటీవల మరణించిన నైన్ పాక గ్రామంలో కీ.శే గొడుగు అంకూష్ కుటుంబ సభ్యులను. మాజీ ఎంపీటీసీ గొడుగు విజేందర్ తండ్రి కీ.శే గొడుగు కాశీం కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియచేసిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గొర్రె సాగర్ ఉప సర్పంచ్ గడ్డి రాములు రత్న తిరుపతి పాల్గొన్నారు.



## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది...అవార్డులు బాధ్యతలను పెంచుతాయి

### - కాంగ్రెస్ పార్టీ నాయకులు అబ్దుల్ రజాక్

### - షేక్ సాబీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్.

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్ కాలనీ లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేస్తున్న విక్కుర్తి లక్ష్మీనారాయణ తెలంగాణ సాహితి కళా సేవా సమితి ఉగాది ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన సందర్భంగా వారిని పాఠశాల లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ అబ్దుల్ రజాక్. మార్కెట్ కమిటీ డైరెక్టర్ షేక్ సాబీర్ మాట్లాడుతూ " అవార్డులు వృత్తి బాధ్యతలను మరింత పెంచుతాయని, అందులో ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనది గౌరవప్రదమైనదని, ఎందుకంటే ఇది ఉత్తమ సమాజ నిర్మాణానికి, దేశ భవిష్యత్తును రూపుదిద్దడంలో కీలకపాత్ర పోషిస్తుందని, విద్యార్థులలో క్రమశిక్షణ జ్ఞానాన్ని పెంపొందిస్తూ వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులదేనని, సంస్కృతిని ఉన్నత మార్గంలో ఉంచడంలో ఉపాధ్యాయుల కృషి వెలకట్టలేనిదని, ఇంజనీర్లు, డాక్టర్లు, నాయకులు మరియు ఆవిష్కర్తల వంటి దేశ పౌరుల భవిష్యత్తును ఉపాధ్యాయులు రూపొందిస్తారని, విద్యార్థులకు అవసరమైన కమ్యూనికేషన్, క్రమశిక్షణ మరియు సమస్య పరిష్కార నైపుణ్యాలను బోధించి, వారిని జ్ఞానవంతులుగా మారుస్తారని, ఉపాధ్యాయులు కేవలం విద్యను అందించడమే కాకుండా విద్యార్థులు నైతిక విలువలను పెంచి వారిని ఉత్తమ పౌరులుగా మారుస్తారని, విద్యార్థుల జీవితంలో మార్పు తీసుకురావడంలో మరియు కష్ట



సమయాల్లో సరైన మార్గదర్శకత్వం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యమైనదని,' పాఠశాల లేని పల్లెటూరు అయినా ఉండవచ్చేమో గాని ఉపాధ్యాయుడు లేని ఊరు మాత్రం ఉండకూడదు' అనే మాట ఉపాధ్యాయుని ప్రాముఖ్యతను తెలియజేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు. సయ్యద్ షబ్బీర్. అక్కన్న పెల్లి పరుశు రాం పాల్గొన్నారు.

## వేములవాడ తహసీల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ సీనియర్ నాయకులు పిన్నింటి హన్మాండ్లు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని వేములవాడ అర్బన్ తహసీల్దార్ జయంత్ ను శ్రీ రాజరాజేశ్వర వ్యాపారుల సంఘం అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు పిన్నింటి హన్మాండ్లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ కప్పి రాజన్న ప్రసాదం అందజేశారు మరియు తదితర అంశాలపై మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.



# రంగస్థల కళలకు పునర్జీవం

### - చందుర్తి కళాకారుల ఆధ్యాత్మిక నాటక ప్రదర్శన

### - తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి

### - గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య,

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని పల్లెటూరి మట్టిలో నిగూఢంగా ఉన్న కళాకారుల ప్రతిభకు చందుర్తి వేదికైంది. మండల కేంద్రంలోని సాధు సజ్జన భజన మండలి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి "శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి చరిత్ర" అనే ఆధ్యాత్మిక నాటకాన్ని అత్యంత వైభవంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పులి సత్తయ్య, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మరియు ఇతర ముఖ్య నేతలు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ.. అంతరించిపోతున్న రంగస్థల కళలకు ప్రాణం పోస్తున్న చందుర్తి కళాకారుల కృషి మరువలేనిదని, ఏళ్ల తరబడి ఈ ఆధ్యాత్మిక నాటక సంప్రదాయాన్ని కొనసాగించడం అభినందనీయమని కొనియాడారు. జిల్లా ఉద్యమ కళాకారుల అధ్యక్షుడు వారాల దేవయ్య మాట్లాడుతూ.. పగలు పొలాల్లో కష్టపడే రైతులు, కూలీలు రాత్రివేళల్లో కళాకారులుగా మారి ఇంతటి గొప్ప కళాఖండాన్ని ప్రదర్శించడం స్ఫూర్తిదాయకమన్నారు. ప్రభుత్వం ఇలాంటి నాటక కళాకారులను ప్రోత్సహించాలని రాష్ట్ర జానపద కళా సంస్థల నేతలు ఈ సందర్భంగా కోరారు. మంగళవారం తెల్లవారుజామున 6 గంటల వరకు సాగిన ఈ నాటకంలో మద్రి మల్లేశం (భూదేవి), మద్రి సందీప్ (ఇంద్రుడు), రాజూరి జనార్ధన్ (బ్రహ్మంగారు), మద్రి భూమేష్ (బ్రహ్మ), చిందం వెంకటి (శంకరుడు), తిప్పరి భూమేష్ (లక్ష్మి) వంటి సుమారు 35 మంది కళాకారులు తమ అద్భుత నటనతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. చందుర్తి చుట్టుపక్కల మండలాల నుంచి తరలివచ్చిన ప్రజలతో గ్రామం కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో మండల నేతలు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో కళాభిమానులు పాల్గొన్నారు.







## భీమన్నను దర్శించుకున్న ఉమ్మడి కరీంనగర్ విజిలెన్స్ ఎస్పీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని ఉమ్మడి కరీంనగర్ జిల్లా విజిలెన్స్ ఎస్పీ శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ మండపంలో అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఈఓ ఎల్ రమాదేవి స్వామివారి శేషవస్త్రం, లడ్డూ ప్రసాదాన్ని వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.






## చందుర్తి బోయినిపల్లి ముస్తాబాద్ మండల సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం

### - నూతన సర్పంచులకు రెండవ రోజు ప్రత్యేక శిక్షణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండల పరిషత్ కార్యాలయంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు చందుర్తి మండలం బోయినపల్లి మండలం ముస్తాబాద్ మండలం మూడు మండలాల నూతన సర్పంచులకు సోమవారం నుండి ఐదు రోజులు నూతన సర్పంచ్ లకు శిక్షణ కార్యక్రమం భాగంగా రెండో రోజు కూడా శిక్షణ తరగతులు నిర్వహించారు గ్రామ అభివృద్ధి పనులు శానిటేషన్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పనులపై ఇంటి పన్నులు నల్ల పనులు గ్రామంలో జరిగే అన్ని కార్యక్రమాలను ఏ విధంగా అనుసరించాలి దానిపై శిక్షణ ఇవ్వడం జరిగింది మరియు రాజ్యాంగం పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామ పరిపాలన వ్యవస్థ పై సర్పంచులందరికీ శిక్షణ ఇచ్చారు విబి - జి రామ్ బిల్లు అమలతో ఎస్త్రఅతీవస్థు చట్టం రద్దు ఈ కొత్త బిల్లు వికాసిత్ భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణ ంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి మౌలిక సదుపాయాల అభివృద్ధి సామాజిక సంక్షేమం మరియు



పర్యావరణ పరిరక్షణ కోసం రూపొందించబడింది గ్రామపంచాయతీ సంబంధించిన నిధులు విధులకు విబి - జి రామ్ బడ్జెట్ వివిధ కార్యక్రమాలన్నీ వీటి పరిధిలోకి ఉండబోతున్నాయి రెండవరోజు అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో బోయిన్పల్లి ఎంపీడీవో మరియు చందుర్తి ఎంపీఓ కొనరావుపేట ఈజీఎస్ ఏపీవో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ రెండు రోజుల జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ప్రారంభోత్సవం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారం ళిస్థానంరి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, రాజన్న సిరిసిల్ల వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం లో రెండు రోజుల పాటు నిర్వహించిన విద్యార్థి సాంకేతిక సదస్సు - 2026ను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శ్రీ .బి. బాలు నాయక్ (జేఎన్టీయూహెచ్ అడ్మిషన్స్ డైరెక్టర్) గారు, ఇటువంటి సదస్సులు అభివృద్ధికి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. కొత్త ఆలోచనలను, సృజనాత్మకతను ప్రదర్శించే దిశగా ఆలోచించాలని ఆయన విద్యార్థులకు సలహా ఇచ్చారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టి.వేణుగోపాల్, హెచ్ఓడీ ఈసీఈ డాక్టర్ ధీరాజ్ సునెహెరా, రంజిత్ (ఎంఈ), భాస్కర్ (ఈఈఈ), రవికుమార్ (ఈసీఈ), శ్రవణ్ కుమార్ (సీఎస్ఈ), తిరుపతి ( సి.ఆర్.సి), మరియు ఉపాధ్యాయులు, బోధనేతర సిబంది మరియు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

### - రాజన్న జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే





**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్పీ శ్రీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదవుతున్న కేసుల వివరాలు, రికార్డులను సమగ్రంగా పరిశీలించారు. కేసుల దర్యాప్తులో ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి, చట్టపరంగా నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలని ఆదేశించారు.

ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా విలేజ్ పోలీస్ ఆఫీసర్ విపిఓ వ్యవస్థను పకడ్బందీగా అమలు చేయాలని, వార్డులు, గ్రామాలను నిరంతరం సందర్శిస్తూ ప్రజలతో మమేకమై నేర నియంత్రణలో భాగస్వామ్యం కావాలని సూచించారు. ప్రజా ఫిర్యాదులపై ఆలస్యం చేయకుండా బాధితులకు తక్షణ స్పందన ఇవ్వాలని తెలిపారు.

పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, డయల్ 100 కాల్స్‌కు వెంటనే స్పందిస్తూ సంఘటనా స్థలానికి త్వరితగతిన చేరుకోవాలని బ్లూ కోల్ట్, పెట్రోల్ వాహన సిబ్బందిని ఆదేశించారు. పెట్రోలింగ్ సమయంలో రౌడీ షీటర్లపై నిఘా ఉంచాలని పేర్కొన్నారు.

నేరాల నివారణలో భాగంగా సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పెంచాలని, కీలక ప్రదేశాల్లో మరిన్ని కెమెరాలు అమర్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.

రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని, "ూతీతీఱజవ ూశ్రీఱజవ" కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ రైడింగ్, మైనర్ల డ్రైవింగ్‌పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.

ఈ తనిఖీ కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోతంగల్ మండల కేంద్రంలో శ్రీ రామ మందిరంలో చండీ ఏకం నిర్వహించారు

**కోటగిరి,/పోతంగల్, మార్చి 24, నీలగిరి వార్త ప్రతినిధి**

నిజామాబాద్ జిల్లా పోతంగల్ మండల కేంద్రశీ లో గల అతి పురాతనమైన శ్రీ రామ్ మందిరం లో మంగళవారం శ్రీరామ నవమి సందర్భంగా చశీడి యాగం, విష్ణు యాగం జరిగాయి. ఈ మందిరం వ్యవస్థాపకులు బ్రహ్మా శ్రీ శ్రీరామ్ మహారాజ, బ్రహ్మా శ్రీ శ్రీనివాస్, బ్రహ్మా శ్రీ గజానన్ వారి నేతృత్వం లో వేద పండితులు బ్రహ్మా శ్రీ సతీష్, బ్రహ్మా శ్రీ అనంత్ మహారాజ, బ్రహ్మా శ్రీ రాజు మహారాజు లు ఘనంగా హో మా లు పూర్తి చేశారు. మండల బీజేపీ నాయకులు, పబ్బ శేఖర్, శ్రీకర్ మహారాజ్, శేఖర్ సెట్, గంధపు హనుమాన్లు, పగల నవీన్, రాజు, నాగయ్య, గంగారం ,గ్రామ పెద్దలు, కిషన్ రావు, కృష్ణ వేణి, లలితా శర్మ, లీలా వ తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు గీతా మూర్తి ప్రత్యేక అతిథిగా విచ్చేసి ఈ హోమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో ఉన్న భక్తులందరూ పాల్గొన్నారు.



## టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యులు కావాలి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**నీలగిరి వార్త ప్రతినిధి మార్చి 24**

బోయినపల్లి మండలం కొదురుపాక పీహెచ్ సీలో ప్రపంచ టీబీ నివారణ దినోత్సవం పేషెంట్లకు పోషకాహార కిట్ల పంపిణీ ఉత్తమ వైద్య సేవలు అందించిన వైద్యులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేత టీబీ రహిత జిల్లాగా తీర్చిదిద్దే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. ప్రపంచ టీబీ నివారణ దినోత్సవాన్ని బోయినపల్లి మండలం కొదురుపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో మంగళవారం నిర్వహించగా, కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా 15 మంది టీబీ బాధితులకు పోషకాహార కిట్లు, కోడిగుడ్లను కలెక్టర్ గరిమ అగ్రవాల్, అధికారులు పంపిణీ చేశారు. అలాగే టీబీ రహిత గ్రామాలుగా ప్రకటించిన 20 గ్రామాల కార్యదర్శులు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు, ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందించి, శాలువాతో సన్మానించారు. వారి సేవలను కొనియాడారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొబైల్ ఎక్స్ రే యంత్రం ద్వారా జిల్లాలోని 42 గ్రామాల్లో మొత్తం 100 రోజుల్లో చేయనున్న వ్యాధి నిర్ధారణ పరీక్షల ప్రోగ్రామ్ ను కలెక్టర్ ప్రారంభించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. టీబీ నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లు ఆవిష్కరించి, ప్రతిజ్ఞ చేశారు. కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మార్చి 6 నుంచి జూన్ 12 వ తేదీ వరకు అన్ని శాఖలకు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ప్రత్యేక వైద్య నిపుణులతో సేవలు అందిస్తున్నామని వివరించారు. రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు సైతం వైద్య పరీక్షలు చేయిస్తున్నామని తెలిపారు. టీబీ ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా జిల్లాలో టీబీ నిర్ధారణ ఆరోగ్య పరీక్షలు మొబైల్ వాహనం, ఎక్స్ రే యంత్రం ద్వారా




ప్రణాళిక ప్రకారం చేస్తారని, మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మెరుగైన వైద్య సేవల కోసం జిల్లా, ఇతర ఆసుపత్రులకు తరలించి వైద్యం అందించాలని సూచించారు. టీబీ బాధితులకు ప్రతి నెలా రూ. వెయ్యి ఆర్థిక సహాయం ప్రభుత్వం అందిస్తున్నదని వెల్లడించారు. పేషెంట్లు కచ్చితంగా మందులు వాడుతూ.. పోషకాహారం తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 360 మందికి పోషకాహార కిట్లు పంపిణీ చేశామని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి రజిత, ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిత, డిప్యూటీ డీఎం హెచ్ ఓ నాగేంద్ర బాబు, వైద్యులు శంకర్, సత్యనారాయణ, ఆనంద్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ రేణు ప్రియాంక, రాజు కుమార్, తహసీల్దార్ నారాయణ రెడ్డి, సర్పంచ్ కే మంజుల, ఎంపీఓ శ్రీధర్, టీబీ సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరి మండల కేంద్రంలో రోడ్డు పక్కన భిక్షాటన చేసే అమ్మాయి చనిపోయింది

**కోటగిరి, మార్చి 24, నీలగిరి వార్త ప్రతినిధి.**

కోటగిరి మండల కేంద్రంలో వారానికి ఒక్క సారి సొంత నిర్వహించే పక్కన ఉన్న ఖాళీ స్థలంలో చిన్న పార్టీ చిన్న గుడిసె తీసుకొని బిక్షాటన చేసుకొని జీవనం కొనసాగించేవారు పూజ అనే అమ్మాయి చనిపోవడంతో స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఆయన సొంత ఖర్చులతో ఆశవాణి గ్రామపంచాయతీ సభ్యులతో కలిసి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామపంచాయతీ సిబ్బంది సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలిపారు.




## ఆయన ఆలోచన అభివృద్ధి పైనే!!

**ప్రజా సంక్షేమమే పరమావధిగా ముందుకెళ్లడమే ఆయన లక్ష్యం!!**

**పలు అభివృద్ధి అంశాలను శాసనసభ దృష్టికి తీసుకువచ్చిన**

**శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి!!**

**నీలగిరి వార్త ప్రతినిధి**
**వనపర్తి జిల్లా ప్రతినిధి**

లివనపర్తి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలన్న సంకల్పమే పరమావధిగా భావించి ప్రతిక్షణం అభివృద్ధి ఆలోచనలతోనే ముందుకు సాగుతున్నారు వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ క్రమంలో మంగళవారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి అంశాలను అసెంబ్లీలో ప్రస్తావించారు వనపర్తి నియోజకవర్గంలో హాం ప్రాజెక్టు ద్వారా పలు రహదారుల అభివృద్ధి కోసం రూ. 400 కోట్లతో టెండర్లు పిలిచినందుకు ధన్యవాదాలు తెలియజేశారు ఇందులో భాగంగా వనపర్తి గోపాల్పేట్ బిజినపల్లి వనపర్తి ఖిల్లా ఘణపురం మొల్గర వనపర్తి కొత్తకోట నాలుగు లైన్ల రహదారి వనపర్తి పట్టణ శివారు, రోడ్డు వైన్డింగ్ కు సంబంధించిన డ్రైనేజీల నిర్మాణం కోసం 25 కోట్లు మంజూరు చేయాలని కోరారు అలాగే పెబ్బేరు మున్సిపాలిటీ కోసం మరో 5 కోట్లు మంజూరు చేసేందుకు ప్రపోజల్సు ఇచ్చినట్లు ఎమ్మెల్యే శాసనసభ్యులు తీసుకొచ్చారు వనపర్తి నుంచి పెబ్బేరు మున్సిపాలిటీకి ఉన్న 20 కిలోమీటర్ల పొడవున్న రహదారిని నాలుగు లైన్ల రహదారిగా మార్చాలని ఆ రహదారి కర్నూలుకు లింక్ అయి ఉండటం వల్ల హెవీ ట్రాఫిక్ ఉంటుందని దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన కోరారు ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను సంబంధిత మంత్రులకు సమర్పించినట్లు ఆయన చెప్పారు వనపర్తి జిల్లా కేంద్రంలో ఆర్ అండ్ బి సంబంధించి ఎస్సీ కార్యాలయం నిర్మాణం చేపట్టేందుకు సంబంధించిన నివేదికలను మంత్రి కి



అందించినట్లు అందుకు సంబంధించింది మంజూరి చేయవలసిందిగా ఎమ్మెల్యే కోరారు.

## మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త**

మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత పాపారావు ఎట్టకేలకు పోలీసులకు లొంగిపోయారు. ఆయనపై రెండు కోట్ల రూపాయల రివార్డు ఉంది. కొంతమంది ఎన్కౌంటర్లో మృతిచెందగా, మరికొందరు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు 32 మంది మావోయిస్టు లు లొంగిపోవడంతో మావోయిస్టు కు తీవ్రంగా దెబ్బ తగులుతూనే ఉంది. తాజాగా మావోయిస్టు అగ్ర నేత పాపారావు లొంగుబాటుతో మావోయిస్టు ల చరిత్ర ముగిసినట్లే. మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య లొంగిపోయారు. తన 17 మంది అనుచరులతో కలిసి బీజాపుర్ ఎస్పీ ఎదుట లొంగిపోయారు. వీరి వద్ద నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ ప్రాంతానికి చెందిన పాపారావుపై రూ.2 కోట్ల రివార్డు ప్రకటించబడింది . ఆయనపై 50కి పైగా కేసులు నమోదై ఉన్నాయి.



## రీడింగ్ ఛాంపియన్‌షిప్ జిల్లా స్థాయికి విద్యార్థుల ఎంపిక

**పెద్దపల్లి జిల్లా, మార్చి 24 నీలగిరి వార్త ప్రతినిధి**

ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంపొందించడం, పుస్తకాల పట్ల ఆసక్తిని అభివృద్ధి చేయడం లక్ష్యంగా మండల స్థాయిలో నిర్వహించిన రీడింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి సిరిమల్లె మహేష్ తెలిపారు. ఈ పోటీల ద్వారా చిన్నారుల్లో స్వచ్ఛంద పఠన అలవాటును పెంపొందించడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం ముఖ్య ఉద్దేశ్యమని పేర్కొన్నారు.మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల నుంచి తెలుగు మరియు ఆంగ్ల భాషల్లో పోటీలు నిర్వహించగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు. మండల స్థాయిలో ఎంపికైన ఈ విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొననున్నారు.తెలుగు విభాగంలో ఎంపికైన విద్యార్థులు:జి. శ్రీశాంత్ 5వ తరగతి, ఎంపీపీఎస్ తారుపల్లిబుర్ర వయనతేజ 4వ తరగతి, ఎంపీపీఎస్ పెద్ద రాతపల్లిసి హెచ్ ఆద్య 1వ తరగతి, ఎంపీపీఎస్ మడిపల్లిఆంగ్ల విభాగంలో ఎంపికైన విద్యార్థులు:కె. మాన్విత 2వ తరగతి, ఎంపీపీఎస్ వెన్నంపల్లిఏ. మనస్వి 4వ తరగతి, ఎంపీపీఎస్ పెగడపల్లి ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రఘురాం, జగదీశ్వరచారి, వెంకటేష్, కోటేశ్వర్ పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా పులి శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, బండారి కుమార్, మాధవి వ్యవహరించారు. అదనంగా, మండలంలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మండల స్థాయి పోటీలలో విద్యార్థులు చూపిన ప్రతిభ జిల్లా స్థాయిలో కూడా మెరుగైన ఫలితాలు సాధించేందుకు దోహదపడుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.



## మైనింగ్ శాఖపై ప్రజా భవన్ లో అఖిలపక్ష ఐక్యవేదిక ఫిర్యాదు

**వనపర్తి లో ఉన్న గుట్టలు అడవులు కాపాడండి**

**నీలగిరి వార్త ప్రతినిధి వనపర్తి జిల్లా ప్రతినిధి**

హైదరాబాదులోని ప్రజా భవన్ లో ప్రతి మంగళవారం జరిగే ప్రజావాణి నీలో భాగంగా ప్రజావాణి ఇన్చార్జ్ ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి కి వినతిపత్రం అందజేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు. డా“ సతీష్ యాదవ్. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ యాదవ్ మాట్లాడుతూ, రెండు సంవత్సరాలుగా వనపర్తి లోని గుట్టలను తవ్వుతున్న అక్రమార్కులకు అండదండలు అందిస్తూ కొందరు ప్రజాప్రతినిధులు, అధికారులు కోట్లలో సంపాదిస్తున్నారని, వారిపై చర్యలు తీసుకోవాలని, లేకుంటే వనపర్తి పేరు మార్చాలని ఎందుకంటే కొండలు, అడవులు ఉన్నాయి కాబట్టి వనపర్తి పేరు వచ్చిందని, అంతేగాక గుట్టలు ఉంటే ఋతుపవనాలను ఆకర్షించి వర్షాలు పడతాయని లేకుంటే వనపర్తి ఎడారి అవుతుందని అరికట్టాల్సిన అవసరం అధికారులకు ఉందని తేల్చి చెప్పారు.ఈ కార్యక్రమంలో డా“ సతీష్ యాదవ్, బీ.ఎస్పి కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి మైబూస్, గోపాల్ రావు, బాలస్వామి, శేఖర్ నాయక్, ఎంఐఎం నాయకులు, సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## బండలేమూర్ గ్రామంలో హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం

**ఇబ్రహీంపట్నం, 24 మర్చి నీలగిరి వార్త ప్రతినిధి**

రంగారెడ్డి జిల్లా, మండల పరిధి లో ని బండ లేమూర్ గ్రామంలో మంగళవారం హెరిటేజ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. పశువుల కు సిజినల్ వ్యాధులు ప్రబల పడకుండా రైతులు వాటిపై అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ ప్రభాకర్ సుచించారు. ముఖ్యంగా వాటికి కావల్సిన నట్టల మాత్రలు, కాల్షియం, మినరల్ మిక్సర్, వాడకం దాన వాడకం విధానం రైతులకు తెలియజేశారు. అదే విధంగా పశువులకు ఇన్సూ రెన్సు సౌకర్యం ఉందని తెలియజేశారు. రైతులు హెరిటేజ్ సేవలు ఉపయోగించుకోవాలనారు. ఈ కార్యక్రమంలో యాచారం బీఎంసి మేనేజర్ శ్రీనివాస్ నాయుడు , బండ లేమూర్ హెరిటేజ్ పాల సేకరన కేంద్రం నిర్వహకులు గునుకుల పరమేశ్ యాదవ్, హెరిటేజ్ పాడి రైతులు వట్టి పెద్దులు, బీమనమోని వెంకటయ్య, పతులోత్ శ్రీకాంత్ ,వర్త్య లక్షమా, జోగు రాజు, జోగు శంకర్, జర్పుల సుఖ్య, సాగర్, రాజేందర్, శంకర్, ప త్లోత్ బాలు, గునుకుల ఎల్లయ్య, మహేష్ , వట్టి పరమేశ్, మారయ్య , మొమ్మద్ పాషా, జపాల నవీన్ , జక్కుల శంకరయ్య, పతులోత్ బిచ్చ, పాండు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం

**రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**రైతు భరోసా నిధుల విడుదలపై కొత్వాల హర్షం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి**



తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అనీ, రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన సాగిస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. యాసంగి పెట్టుబడుల క్రింద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో లిమొదటి విడత 70 లక్షల మంది రైతులకు ఒక ఎకరానికి 6,000 రూపాయలు చొప్పున 3,590 కోట్ల రూపాయలు విడుదల చేయడాన్ని కొత్వాల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పంట పెట్టుబడి సాయం క్రింద తెలంగాణా ప్రభుత్వం రైతు భరోసా పథకం క్రింద ప్రతి సంవత్సరం రెండు విడతల్లో (ఖరీఫ్, రబి) ఎకరానికి 6 వేల రూపాయలు చొప్పున ఏడాదికి 12 వేల రూపాయలు అందజేస్తున్నదన్నారు. రైతు భరోసా క్రింద లికోటిన్నర ఎకరాలకు 9 వేల కోట్లు రూపాయలు పెట్టుబడి సాయం అందించనుందనీ, మొదటి విడతగా 3,590 కోట్లు, రెండవ విడతగా 2,650 కోట్లను, మూడవ విడతగా 2,760 కోట్లు ఏప్రిల్ నెలాఖరులో మిగతా పైకాన్ని రైతులకు అందజేయనుందన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రి వర్గం మొత్తం రైతు పక్షపాతిగా పాలన సాగిస్తున్నారన్నారు. రైతు భరోసా నిధుల విడుదల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు రాష్ట్ర రైతులు కృతజ్ఞతలు తెలుపుతున్నారని కొత్వాల అన్నారు.

# రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇచ్చి రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ కూటమి నాయకులతో కలిసి రైతన్న మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.రైతుల ఇంటింటికి వెళ్లి వారిని కలిసి అన్నదాత సుఖీభవ నిధులు తమ ఖాతాలో జమ అయ్యాయా లేదని అడిగి తెలుసుకున్నారు రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గురించి వివరించారు .

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ అనంతరం గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కులను ఐదుగురు లబ్ధిదారులకు రు 2,57,842 / ల విలువగల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే కూటమి నాయకులతో కలిసిఇంటింటికి వెళ్లి అందజేశారు. వారి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమం పథకాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని రైతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తుందని సీఎం సహాయ నిధి పేద ప్రజలకు కొండంత భరోసానిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపని చిన్ని కొవ్వూరు మండల టిడిపి అధ్యక్షులు , బేతిన నారాయణ సొసైటీ



అధ్యక్షులు సుంకర సత్తిబాబు ఏం సి డైరెక్టర్లు , జొన్నా బాలకృష్ణ , కొప్పాక విజయ్ కుమార్ , ఎరుబండి వెంకటరావు కలగర రంగారావు పెరుగు సాంబశివ, చౌటపల్లి సూర్యారావు , కోమటి కృష్ణంరాజు చౌటిపల్లి వీర్రాజు, వాసురెడ్డి వెంకటేష్ వ్యవసాయ అధికారి ఏడి శ్రీనివాస్ ఏవో గంగాధర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ధార్మిక యాత్రలో భాగంగా శ్రీవాది రాజ వైభోత్సవాలలో పాల్గొన్న శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుబుదేంద్ర తీర్థులు

**మంత్రాలయం, మార్చి 24 నీలగిరి వార్త**

మంత్రాలయం:ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మంత్రాలయం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్ర తీర్థులు ధార్మిక యాత్ర లో భాగంగా మంగళవారం రోజున కర్ణాటకలోని కోటేశ్వర దేవస్థానం మరియు ఆనేగుంది గణపతి ఆలయాన్ని సందర్శించారు.శ్రీ సోదే వాదిరాజ మఠం వారు నిర్వహించే శ్రీ వాదిరాజ వైభవోత్సవాలలో పాల్గొనేందుకు వచ్చిన స్వామీజీ హువినకెరెకు వెళ్లారు.పెద్ద సంఖ్యలో భక్తులు,శిష్యులు,భజన మండలి వారు ఎంతో భక్తి శ్రద్ధలతో, ఉత్సాహంగా పాల్గొని, స్వామి వారికి ఘనంగా స్వాగతం పలికి, భారీగా ఊరేగింపు చేశారు.అనంతరం హువినకెరెలో జరిగిన శ్రీ వాదిరాజ వైభవోత్సవ వేడుకలకు శ్రీ స్వామీజీ శ్రీకారం చుట్టారు.కార్యక్రమం అనంతరం ఉప్పుందను సందర్శించిన శ్రీ స్వామిజీ, అక్కడ పునర్నిర్మించిన శ్రీ మఠాన్ని ప్రారంభించి భక్తులందరికి స్వామీజీ ఆశీర్వదించారు.





# పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : ప్రముఖ క్రైస్తవ సువార్తకుడు పాస్టర్ ప్రవీణ్ పగడాల చనిపోయి సంవత్సర కాలమైన తరుణంలో కొవ్వూరు పట్టణంలో లోని కృప రీజెంట్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ వారు పట్టణంలోని క్రిస్టియన్ పేట నాలుగో వార్డ్ నందు పాస్టర్ ఎస్ ఎడ్వర్డ్ చర్చి వద్ద సమావేశం కృప రీజెంట్ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రవీణ్ పగడాల చిత్రపటానికి పూలమాలలు వేసి, కొవ్వొత్తులను వెలిగించి ఘన నివాళి అర్పించారు. పలువురు ప్రవీణ్ గురించి మాట్లాడుతూ ఏసుక్రీస్తు విశ్వాస సంఘాలకు పగడాల అందించిన సేవలను కొనియాడారు. వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రభువైన ఏసుక్రీస్తు లో ఐక్యం చెందాలని ప్రార్థించారు. కొవ్వూరు పరిసర ప్రాంతాలలో క్రీస్తు పరిచర్య చేయు పాస్టర్స్ అందరూ సంయుక్తంగా కృపా రీజెంట్ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ ద్వారా ఈ కార్యక్రమానికి అందరూ వచ్చి ప్రవీణ్ ప్రగడాల ఆత్మ శాంతి చేకూరాలని వారి మరణానికి కారణమైన నిజాలను ప్రభుత్వం బయటికి తీసే విధంగా చర్యలు త్వరితగతిన చేపట్టాలని కోరారు. ఈ



కార్యక్రమానికి ఎస్ ఎడ్వర్డ్ గౌరవాధ్యక్షులు అధ్యక్షత వహించగా ప్రెసిడెంట్ జాన్ ఇజ్రాయిల్, కార్యదర్శి ముప్పిడి బుజ్జిబాబు , కే నవీన్ కుమార్ కోశాధికారి, మరియు సభ్యులు, మహిళ పాస్టర్ సభ్యులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ గండి పోశమ్మ అమ్మ వారి హుండీ లెక్కింపు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం కుమార దేవం గ్రామం గోదావరి గట్టుపై ఉన్న మాతృశ్రీ గండి పోశమ్మ అమ్మవారి దేవస్థానం యొక్క ఆలయహుండీలు లెక్కింపు గురువారం ఉదయం గం 9:30 ని.లకు హుండి తెరిచి ఆదాయం లెక్కిస్తారు కావున ఆసక్తి గల భక్తులు లెక్కింపులో పాల్గొంటే విధిగా డ్రెస్ కోడ్ హుండీ ఓపెనింగ్ కౌంటింగ్ నిబంధనలు తప్పనిసరిగా పాటించవలసిందిగా దేవస్థాన కార్య నిర్వహణ అధికారిని సిహెచ్ వెంకటలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.



# ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి యుటిఎఫ్

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు ఐక్య ఉపాధ్యాయుల ఫెడరేషన్ (యుటిఎఫ్ ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొవ్వూరు నియోజకవర్గం యూటీఎఫ్ సంఘం ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో రణభేరి నిరాహార దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు.కొవ్వూరు పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద రణభేరి 3.0 ఒకరోజు నిరాహారదీక్ష యుటిఎఫ్ ఉపాధ్యాయల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టారు

యుటిఎఫ్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ గతప్రభుత్వకాలంలో 11వ పిఆర్సి అమలుతోబాటు, ఆర్థిక ప్రయోజనాలు అందించడంలో వ్యవహరించిన తీరు వల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు ఆర్థికంగా తీవ్ర నష్టాలకు గురి కావలసి వచ్చింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం మారితే మా కష్టాలు తొలగుతాయని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెర వేరుస్తుందని ఆశించాము. సమస్యలు పరిష్కారం జరుగుతాయని గత 2 సంవలుగా వేచిచూసాము. అడపాదడపా కొన్ని బకాయిలు చెల్లించడం తప్ప మా సమస్యలు తీరలేదు.ఉద్యోగులకు 12వ పిఆర్సి 2023 సంవత్సరంనుండి అమలు కావలసి ఉంది. ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు గడచినా ఇంతవరకు 12వ పిఆర్సి కమీషనర్ను నియమించలేదు. సకాలంలో డిఏలు ఇవ్వకుండా వాయిదా వేస్తున్నారు. రిటైరు అయినవారికి 18 నెలల కాలంగా గ్రాట్యుటీ, లీవు ఎన్ క్యాష్మెంట్ చెల్లించడం లేదు.వీటిన్నిటి నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లలో అసంతృప్తి పెరుగకుండా బడ్జెట్ సమావేశాల నాటికయినా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కి లక్ష పోస్టు కార్డులు పోస్ట్ చేసాము. దాదాపు 15 వేల మందితో ఫిబ్రవరి 17వ తేదీన విజయవాడలో ధర్నా చేసాము. ప్రభుత్వం నుండి కనీస స్పందన లేదు. ఈ నేపథ్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయుల డిమాండ్ల పరిష్కారం నిమిత్తం మరోమారు ఉద్యమించాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.. పిఆర్సి కమీషన్ చైర్మనన్ను వెంటనే నియమించాలి.2.29% ఐ.ఆర్. వెంటనే ప్రకటించాలి. పెండింగ్ డిఏలు విడుదల చేయాలి. ఉద్యోగుల, పెన్షనర్ల బకాయిల చెల్లింపుకు రూట్మ్యాప్




ప్రకటించాలి.

సిపిఎస్ రద్దు చేయాలి. మెమో 57 ప్రకారం 2004కు ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికీ పాత పెన్షన్ అమలు చేయాలి.

. హెల్త్ కార్డుల, మెడికల్ బిల్సు సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

కోవిడ్ సమయంలో మరణించిన 953 పంచాయతీ రాజ్ ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలి.

సమస్యల సాధన నిమిత్తం కొవ్వూరు పట్టణంలో ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టడం జరిగింది.అని అన్నారు అనంతరం ఎమ్మార్వో ఎం దుర్గాప్రసాద్ కి వినతి పత్రాన్ని అందజేశారు.మానవ హక్కుల సంఘం వైస్ ప్రెసిడెంట్ నంబూరి శ్రీమన్నారాయణ సిఐటియు జిల్లా ప్రెసిడెంట్ ఎం సుందరం బాబు ఈ శిబిరానికి సంఘీభావం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి పిల్లి జైకర్, జిల్లా కోశాధికారి పిల్లి శ్రీనివాసమూర్తి జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసన్ డి మనోజ్ కుమార్ కొవ్వూరు ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్ భాష చాగల్లు మండల ప్రెసిడెంట్ పి టి ఎన్ శ్రీను బాబు ప్రధాన కార్యదర్శి పట్టా రవి వర్మ కోశాధికారి వై నాగరాజు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎప్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ 200 స్టీల్ కంచాలు అందజేత

తాళ్లపూడి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు కోరిన వెంటనే ఎప్రాయిము ట్రస్ట్ ద్వారా వేగేశ్వరపురం హై స్కూల్ విద్యార్థులకు 200 స్టీల్ ప్లేట్స్ ను అందచేశారు. మండలం లోని పోచవరం గ్రామానికి చెందిన.ఎప్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డా.బిషప్ గెద్దం విలియమ్స్, గోల్డెన్ నంది అవార్డు గ్రహీత డా. బిషప్ మనస్సే బాబు ఎప్రాయిము ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇటీవల ఎమ్మెల్యే ముప్పిడి తాళ్లపూడి మండలం లోని వేగేశ్వరపురం హై స్కూల్ లో మధ్యాహ్న భోజనం జరుగుతున్న తీరు పరిశీలించేందుకు విచ్చేసారు. ఈ సంధర్బంగా విద్యార్థినీలు భోజనం మెనూ బాగుండటం లేదని, భోజనం చేయటానికి ప్లేట్స్ లేవని ఎమ్మెల్యే కు వెల్లడించారు. ఇదే కార్యక్రమానికి హాజరైన విలియమ్స్ ఎమ్మెల్యే ముప్పిడి కోరిక మీదట వెనటనే స్పందించి విద్యార్థులకు 200 స్టీల్ ప్లేట్స్ అందచేశారు. ఎమ్మెల్యే ముప్పిడి తో పాటు ఏ.ఎం.సి చైర్మన్ నాదెళ్ల శ్రీ రాం, డా.బిషప్ విలియమ్స్, డా.బిషప్ మనస్సే బాబు టీడీపీ నాయకులు హాజరయ్యారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న అధ్యక్షతన ప్రెస్ మీట్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నీలగిరి వార్త ప్రతినిధి 24.**

తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముచ్చటగా మూడవసారి ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో ప్రవేశపెట్టిన అటువంటి పలు అంశాలను ప్రస్తావిస్తూ.ఇంద్రమ్మ రాజ్యం విషగా బడ్జెట్ను ప్రవేశ పెట్టడం చాలా ఆనందకరంగా ఉంది ఇన్సూరెన్స్ స్కీం అద్భుతం దేశము యావత్ తెలంగాణ ను స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలి చరిత్రలో నిలిచిపోయేటువంటి పథకము తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జూన్ రెండవ తారీకు కోటి 15 లక్షల ప్రజానీకానికి ఒక మంచి పథకాన్ని 5 లక్షలు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పేరుతో పథకాన్ని బడ్జెట్లో పెట్టడం చాలా సంతోషం ప్రజలకు మంచి భరోసాని కలిగిస్తుంది ప్రజా ప్రభుత్వం అదేవిధంగా రైతును రాజును చేసే విధంగా రైతు భరోసాను ఎకరానికి ఆరు వేల చొప్పున ఇవ్వడం చాలా శుభసూచకం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ యువత మహిళ రైతు పరిశ్రమలు విద్యుత్తు గృహ నిర్మాణానికి సంబంధించి బడ్జెట్ను ఆమోదయోగ్యమైనటువంటి ప్రజారంచకమైనటువంటి బడ్జెట్ ఇది అని తెలిపారు డిసిసి ప్రెసిడెంట్ ఈ కార్యక్రమంలో పిసిసి జనరల్ సెక్రెటరీ నాగ సీతారాములు, మాజీ జడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు రాష్ట్ర నాయకులు కొత్వాల్ శీను చీకటి కార్తీక్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, నూకల రంగారావు, డిప్యూటీ మేయర్ సిరిపురం లలిత, అదేవిధంగా పలు డివిజన్ల నుంచి కార్పొరేటర్లు, మండల అధ్యక్షులు చింతలపూడి శేఖర్, కొండ వెంకన్న పోలు ఆంతోటి, గౌస్, జై సమిధన సభ్యులు అర్జున్ రావు, పరమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు